




నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం

శ్రీకాకుళం

శుక్రవారం

23--2-2024

పేజీలు 10








# అదిరిన 'ఎయిర్ డెమో'!

## ఆకట్టుకున్న ఇంటర్నేషనల్ సిటీ పరేడ్-తీర ప్రాంతాలన్నీ కలిసి పని చేయాలి-కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్

2లో















### క్యూ ఆర్ కోడ్‌తో

# పది ప్రశ్న పత్రం..

**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్..**

**పరీక్షలకు మన్యం జిల్లా సంసిద్ధం.. కలెక్టర్ నిశాంత్ కుమార్**




**పార్వతీపురం ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్..** పది పబ్లిక్ పరీక్షలలో గత అనుభవాల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ తప్పిదాలు జరగకుండా పక్కా పరీక్షల నిర్వహణకు ప్రశ్నాపత్రంలో క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అమలు చేయనున్నట్లు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ స్పష్టం చేశారు. గురువారం ఉదయం తన కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు విద్యాశాఖ అధికారులు సంబంధిత ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పదిపరీక్షల ప్రశ్నాపత్రంలో ప్రతి పేజీ నందు కోరుకుంటుందని మొదటి పేజీలో విద్యార్థి రోల్ నెంబర్ బార్కోడ్ మైక్రో లెవెల్ లెటర్స్ లో ఉంటాయని మిగిలిన పేజీలలో యూనిక్ డిజిటల్ నంబర్లు పేపర్లో మూడు చోట్ల పొందుపరిచి ఉంచుతామని తద్వారా ఎవరి నుండి ప్రశ్నాపత్రం లీక్ అయిందన్న విషయం స్పష్టంగా బహిర్గతమవుతుందని పక్కా ప్రణాళిక ద్వారా లీకేజీల సమస్య ఉత్పన్నం కాదని పారదర్శకంగా పరీక్షలు నిర్వహించే అవకాశం కలుగుతుందని ఆయన స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని కరెంటు నీటి సదుపాయం ప్రాథమిక వైద్య సదుపాయం పిల్లలు పరీక్షలు రాసేందుకు కేంద్రాలలో బెంచిలో ఏర్పాటు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అలాగే ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ఏపీ టెట్ డీఎస్సీ పరీక్షలపై కూడా సమీక్ష చేపట్టడం కనిపించింది. ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్దేశిత తేదీలలో 9 గంటలలోపు కేంద్రాలకు చేరుకోవాలని .మిగతా2లో

# నేనైతే విశాఖలోనే పోటీ చేయాలనుకుంటున్నా..!

**చీపురుపల్లిలో పోటీ చేయాలని అధిష్టానం అంటోంది**

**విశాఖ దాటి వెళ్లడం ఇష్టం లేదు**

**గంటా మనస్సులోని మాటలివీ..!**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్ :**మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎట్టకేలకు గుట్టు రట్టు చేశారు. గత కొంత కాలంగా ఆయన ఎక్కడి నుంచి పోటీ చేస్తారోనని రకరకాల పుకార్లు చెలరేగిన సంగతి తెలిసిందే. అయితే గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన మనస్సులోని మాటలను బయట పెట్టారు. టీడీపీలో రగులుతున్న సీట్ల చిచ్చు సంగతి బయటకు కక్కేశారు. మాజీ మంత్రి గంటా ఇంకా ఏమన్నారో...ఆయన మాటల్లోనే నాకు విశాఖ జిల్లాలోనే పోటీ చేయాలని ఉంది...నేను విశాఖ నార్త్ నుండి పోటీ చేయడం లేదు...విశాఖ నార్త్ లో వేరే ఇన్ ఛార్జ్ ని పెట్టమన్నా...నన్ను చీపురుపల్లి వెళ్లమని పార్టీ చెప్పింది...కానీ చీపురుపల్లిపై నేను నిర్ణయం తీసుకోలేదు...నేనైతే ఈ జిల్లాలోనే పోటీ చేయాలని అనుకుంటున్నాను...నన్ను ఈ జిల్లా నుండి పంపేద్దాం అనుకుంటున్నారా..? పార్టీ నాయకులకు నా అభిప్రాయాలు చెప్తాను...ఇంకా టీడీపీ, జనసేన సీట్ల లెక్క తేలలేదు...కేవలం నాలుగు సీట్లపై మాత్రమే స్పష్టత వచ్చింది...నేను ప్రతీ ఎన్నికల్లోనూ నియోజకవర్గం మారుతున్నా...కానీ విశాఖ జిల్లాలోనే పోటీ చేస్తున్నాను...ఇప్పుడు కూడా విశాఖ జిల్లాలోనే పోటీ చేయాలని ఉంది...కానీ .మిగతా2లో

# సేవకు నిర్వచనం వాలంటీర్లు

- వీరి సేవకు కృతజ్ఞతలు.
- మాజీ డిప్యూటీసీఎం ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట ఫిబ్రవరి 22,మేజర్‌న్యూస్:**సేవ అనే పదానికి నిర్వచనం వాలంటీరు అని... వీరి సేవలను ప్రజలేవ్వరూ మరచిపోలేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. నరసన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో వాలంటీర్లు కు వందనం కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు వాలంటీర్లు సారథులని, వారి సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ సందర్భంగా సేవ వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు ప్రశంస పత్రాలు మిగతా2లో

# ఎన్నికల ప్రచార జోరు పెంచిన మోజూరు

**శంఖారావ సభ తర్వాత మరింత హుషారు**

**బంజు దేవ్, తిరుపతిరావు వర్గీయుల అండదండలతో తేజోవతి ముందడుగు**



**పార్వతీపురం ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్..** రాష్ట్రం సార్వత్రిక ఎన్నికల మూడ్ లోకి వచ్చేసింది. అధికార వైకాపా సిద్ధమంటూ పొలికేక పెడుతుండగా విపక్ష తెలుగుదేశం జనసేన కూటమి శంఖారావం యుద్ధానికి సిద్ధం అంటూ సై అంటున్నాయి. సాలూరు నియోజకవర్గం లో ఈ సారీ ఎలా అయినా తెలుగుదేశం జెండా ఎగరవేయాలి అన్న పట్టుదలతో నేతలు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. గత అనుభవాలు పార్టీ పరిస్థితి దృష్ట్యా సమీకరణాలను బేరీజు వేసుకుంటూ లోటుపాట్లను సరిదిద్దుకుంటూ పార్టీని విజయ పధాన తీసుకువెళ్లేందుకు కష్టపడుతున్నారు. గతం

# పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

**రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ**



**విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 22,మేజర్‌న్యూస్:** పదోతరగతి, ఇంటర్ తదితర పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేసి, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. తాడేపల్లిలోని విద్యా శాఖ కార్యాలయం నుంచి ఇంటర్మీడియట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో, స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ సౌరబ్ గౌర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి బొత్స మాట్లాడుతూ రానున్నది పరీక్షల కాలమని, అధికారులంతా అప్రమత్తంగా విధులను నిర్వహించాలని ఆదేశించారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు, మార్చి 18వ తేదీ నుంచి నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే ఈ నెల 27 నుంచి టెట్, మార్చి 15 నుంచి డిఎస్‌సి జరుగుతాయని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును ..మిగతా2లో

# వీఎమ్ఆర్డిఏ ముసుగులో గ్రావెల్ దందా

**జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొండలు గుల్ల**

**ఇష్టానుసారం అమ్ముకుంటున్న గుత్తేదారు**

**పట్టించుకోని మైనింగ్ అధికారులు**



**అనకాపల్లి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** అనకాపల్లి మండలంలోని సంపతిపరం రెవెన్యూ పరిధిలో ఇటీవల వీఎమ్ఆర్డిఏ, జిల్లా కలెక్టర్ అనుమతులతో కొండలు పిండి చేసి జీవీఎంసీ పట్టణ ప్రాంతంలో సొంత ఇల్లు లేని నిరుపేదలకు హౌసింగ్ లేఔట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా లేఔట్ నిర్మాణంలో రోడ్లు నిర్మించేందుకు సమీపంలోని కొండలు తవ్వి గ్రావెల్ తో రోడ్లు నిర్మించాల్సి ఉంది. అయితే సదరు గుత్తేదారు దొరికిందే ఛాన్సు అనుకొని గ్రావెల్ తరలింపులో భాగంగా ఇష్టానుసారం బయటకి సైతం అమ్మకాలు చేసేస్తున్నారు. జిల్లా కలెక్టర్, వీఎమ్ఆర్డిఏ ..మిగతా2లో

## వీఎమ్ఆర్డీఏ ముసుగులో గ్రావెల్ దందా

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల ఆదేశాలతో రెండు జేసీబీలు, మూడు లారీలకు గుత్తేదారుకు అనుమతించారని కానీ ట్రాక్టర్లతో బయటి ప్రాంతాలకు గ్రావెల్, కొండ రాళ్ళు తరలించడం విశేషం. ఈ విషయమై గ్రామ సర్పంచ్ నంబారు నాగమణి వివరణ కోరగా మాకు ఎటువంటి సమాచారం లేదని అన్నారు. ఈ విషయమై అనకాపల్లి మైన్స్ అధికారులను వివరణ కోరగా సదరు లేఅౌట్ నిర్మాణంలో గ్రావెల్ తరలించుకోవచ్చని జిల్లా కలెక్టర్, వీఎమ్ఆర్డీఏ కమిషనర్ కు అనుమతులు మంజూరు చేసారని, బయటకి తరలించడం, అమ్ముకోవడం నేరమని వివరించారు. మరి అంతలా బయటకి గ్రావెల్ తరలిస్తున్నప్పటికి అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రావెల్ తరలింపులో రెవెన్యూ, మైన్స్ అధికారులకు వాటా ఉందా? లేక అంతా గుత్తేదారుకేనా? జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలు ఇలా దొడ్డిదారి అమ్మకాలను, గ్రావెల్ మాఫియాను స్వయంగా పోషిస్తున్నాయా? స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియకుండానే గ్రావెల్ అమ్మకం జరుగుతుందా? వారికి కూడా వాటాలు ఇస్తున్నారా? అని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించే ఈ పరీక్షలకు పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎన్నికల ప్రక్రియ కూడా ప్రారంభం కాబోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించడంతోపాటు, స్పాట్ వేల్యూయేషన్‌కు కూడా కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ, నిరంతరం ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని మంత్రి కోరారు. వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసి పరీక్షలను తనిఖీ చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని, ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులతో రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షలు జరిగే రోజు 100 మీటర్లలోపు ఉండే జిరాక్స్ సెంటర్లను బంద్ చేయించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఒక నర్సును ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలను సెల్ ఫోన్ ఫ్రీ జోన్ గా ప్రకటించడం జరిగిందని, సిబ్బంది కూడా సెల్ ఫోన్ లను ఉపయోగించరాదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రానికి వెళ్లే ముందు అమ్మాయిలను మహిళా పోలీసులు తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా బస్సులను ఏర్పాటు చేయాలని, హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత ప్రయాణానికి అనుమతించాలని సూచించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్లను, ఇతర అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుంచి కలెక్టర్ నాగలక్ష్మి, డిఇఓ ఎన్.ప్రేమ్‌కుమార్, డివిఇఓ భీమశంకర్, ఆర్ఐఓ మజ్జి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

### నేనైతే విశాఖలోనే పోటీ చేయాలనుకుంటున్నా..!

(మొదటి పేజీ తరువాయి)

అధిష్టానం ఏం ఆశిస్తుందో నాకర్థం కావడం లేదు. దూరంగా వెళ్లి పోటీ చేయాలంటే ఈ పరిస్థితుల్లో అయ్యే పని కూడా కాదు. కానీ విశాఖ నుంచే పోటీ చేస్తానని అంటున్నాను. అయితే పార్టీ ఎలా నిర్ణయం తీసుకుంటుందో చూడాలి అంటూ ముగించారు.

## సేవకు నిర్వచనం వాలంటీర్లు

(మొదటి పేజీ తరువాయి)

దుస్సాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య,ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ ప్రతినిధి చింతు రామారావు, సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యూ ఆర్ కోడ్‌తో పది ప్రశ్న పత్రం..

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుండి 30వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి 12.45 వరకు చేపట్టబడతాయని అన్నారు. ఓపెన్ స్కూల్ 10 ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 18 నుండి 26 వరకు జరుగుతాయని, ఏపీ టెట్ పరీక్షలు ఫిబ్రవరి 27 నుండి మార్చి 6 వరకు 120 కేంద్రాలలో జరగనున్నట్లు కంప్యూటర్ బేస్ట్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పరీక్షలకు మన్యం జిల్లా సంసిద్ధం.. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..

జిల్లా వ్యాప్తంగా పది పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఫ్లైయింగ్ స్క్వార్లు ఇన్విజిలేటర్లు ఇతరత్రా నిర్వహణ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో 10534 మంది విద్యార్థిని విద్యార్థులు రెగ్యులర్ పరీక్షలకు హాజరు అవుతుండగా, 664 మంది విద్యార్థులు కంపార్ట్మెంటల్ పరీక్షల్లో రాయనున్నట్లు తెలిపారు. వీరి నిమిత్తం 66 కేంద్రాలను ఎంపిక చేసినట్లు స్పష్టం చేశారు. పరీక్షా సమయాలలో మొబైల్ నిషేధిత ప్రాంతంగా ప్రకటించినట్లు తాను సైతం మొబైల్ లను తీసుకు వెళ్లడం లేదని పేర్కొన్నారు. ఓపెన్ 10 పరీక్షలకు 712, ఓపెన్ ఇంటర్ పరీక్షలకు 493 మంది హాజరుకానున్నట్లు మీరు నిమిత్తం 12 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వీరి పరీక్ష మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ జి కేశవరావు నాయుడు డిఎస్పి మురళీధర్ జిల్లా విద్యాశాఖ అధికారిని పగడాలమ్మ జిల్లా రవాణా అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### స్కిల్ హబ్స్ ద్వారా ఎన్ఏసీలో ఉచిత కోర్సులు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్ :** ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత కోర్సులకు శిక్షణ అందనుంది. ఉద్యోగ కల్పనలో భాగంగా గాజువాకలో ఉన్న నేషనల్ అకాడమీ కన్‌స్ట్రక్షన్స్ (న్యాక్)లో ఏర్పాటైన స్కిల్ హబ్స్ ద్వారా పీఎంకేవీవై%--%4.0లో భాగంగా నిరుద్యోగులకు హెల్పర్, ఎలక్ట్రీషియన్, సర్వేయర్, అసిస్టెంట్ ప్లంబర్ కోర్సులో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌వీఎస్ఎస్ రవి కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాధికారి సాయి కృష్ణ చైతన్య కోరారు. టెన్త్, ఆపై చదువుకున్న వారం తా అర్హులేనని, 18-45ఏళ్ల వయస్సున& వారంతా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం 7981022453 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చున్నారు.

## 89వ వార్డులో మెగా వైద్య శిబిరం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్ :** జీవీఎంసీ 89వ వార్డు నాగేంద్ర కాలనీ కూడలిలో గురువారం జిమ్సర్, గీతం దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గీతం అధ్యక్షులు మతుకుమిల్లి శ్రీ భరత్ పర్యవేక్షణలో ఏర్పాటైన ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 89వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి విజయ్ కుమార్, మరడా ప్రదీప్, దాడి సురేష్, పెప్సీ రమణ, జీఎం నాయుడు, బొడ్డేటి రమేష్, విల్లూరి సింహాద్రి, మేడిశెట్టి శ్రీకాంత్, శిలపరశెట్టి నాయుడు, బత్తుల శ్రీను, శిలపర శెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దిరిన 'ఎయిర్ డెమో'!

విశాఖపట్నం, , ఫిబ్రవరి 22: వాణిజ్య, వ్యాపార లావాదేవీలతో పాటు స్నేహపూర్వక ఒప్పందాల విషయంలో ప్రపంచంలోని తీర ప్రాంత దేశాలన్నీ ఒకటిగా పని చేసుకోవాలని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ ఆకాక్షించారు. విశాఖ బీచ్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పురాతనమైన భారత నేవీలో విశాఖ అనేక రంగాల్లో చొరవ చూపిస్తూ దేశానికి రక్షణ కాస్తోందని గుర్తు చేశారు. ధైర్య, సాహసాలతో దేశ పౌరులకు రక్షణగా ఉండే త్రిసైన్యాల తీరు అభినందనీయమన్నారు. తుపాన్లు, విపత్కర సమయాల్లో నేవీ సిబ్బంది రక్షణగా నిలుస్తూ దేశ పౌరుల ప్రాణాల్ని కాపాడుతున్నారని, వారికేమిచ్చి రుణం తీర్చుకోగలమన్నారు. అధునాతన సాహస సంపత్తిని సమకూర్చుకుని, దేశాన్ని రక్షణ కవచంగా కాపాడుకుంటున్న నేవీకి సలాం కొట్టాల్సిందేనన్నారు. మిలాన్%--%2024ను తానెప్పుడూ మర్చిపోలేనన్నారు. తీర ప్రాంత దేశాల స్నేహం కలకాలం నిలవాలని, అందుకు ఇండియన్ నేవీ కూడా మిత్ర దేశాలతో చొరవ కనబర్చాలని కోరారు.

**..కళ్లప్పగిస్తూ..ఎయిర్ డెమో**

ఈ సందర్భంగా నిర్వహించిన ఎయిర్ డెమోను విశాఖ జనం కళ్లప్పగించి మరీ చూశారు. ఎయిర్ పవర్ డిమానిస్ట్రేషన్ కోసం చేపట్టిన ఫుల్‌డ్రెస్ రిహార్సల్స్ ఆకట్టుకున్నాయి. మార్కోస్ ఆకాశం నుంచి కిందకు దిగడం, సముద్రంలో ఉన్న వారిని రక్షించడం, హెలీకాప్టర్లలో మళ్లీ తాళ్ల సహాయంతో పైకి వెళ్లిపోవడం వంటి నేవీ సిబ్బంది ధైర్య సాహసాల్ని అందరూ అభినందించారు. స్వదేశంలో ఆత్మనిర్భర భారత్‌లో భాగంగా అధునాతన సాంతికేతతో తయారై విశాఖలో తొలిసారి సేవలందించిన తేజస్ సేవల్ని కొనియాడారు. దూసుకొస్తున్న వర్సైటైల్ ఫైటర్ కనువిందు చేసింది. నేవీ చీఫ్ ఆర్.హరికుమార్‌కు ప్యారాచూట్ ద్వారా వచ్చి నేవీ సిబ్బంది జ్ఞాపికను అందజేయడం అబ్బురపరిచింది. హుద్‌హుద్‌తో పాలు విపత్కర సమయాల్లో విశాఖలో సేవలందించిన చేతక్ హెలీకాప్టర్ల చక్కర్లను చిన్నా, పాప చూసి ఆనందించారు. భారత నేవీ ధైర్యసాహసాల్ని మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. మిగ్ 29%--%కే వంటి ఫైటర్లు కిందకూ, మీదకూ మెలికలు తిరుగుతూ రావడాన్ని చూసి అచ్చెరువొందారు. నేవీ స్కూల్ చిల్డ్రన్స్ చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ దేశాల ప్రతినిధులు చేపట్టిన కవాతు అదిరింది. నేవీ బ్యాండు వీనుల విందుగా ఉంది. కార్యక్రమంలో ఏపీ ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఈఎన్‌సీ చీఫ్ రాజేష్ పధాకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్‌తో పాటు పలు దేశాల నేవీ ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచార జోరు పెంచిన మోజూరు

(మొదటి పేజీ తరువాయి)

మూడు నాలుగు ఎన్నికలలో అరకు పార్లమెంట్ తో పాటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ తమ ప్రభను చూపించుకోలేకపోతుందని గ్రహించిన పార్టీ అధిష్టానం ఆయా నియోజకవర్గాలలో కొత్త ముఖాలకు చోటు ఇచ్చి తాజా అభ్యర్థులతో పోటీలోకి వెళ్లడం ద్వారా గెలుపును సాధించవచ్చు అన్న ప్రయోగాలకు తెర తీసినట్లు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. అందులో భాగంగానే మన్యం జిల్లా పరిధిలోని పాలకొండ పార్వతీపురం కురుపాం సాలూరు నియోజకవర్గం పరిచయం చేస్తూ ముందుకెళ్లడం ద్వారా అధిష్టానం ఆలోచనలను బలపరుస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సాలూరు నియోజకవర్గం నుండి ఆర్పి బంద్ తిరుపతిరావు తదితర సీనియర్ నాయకుల ఆలోచనలు ప్రయత్నంతో మంజూరు తేజావతి తన ఉద్యోగానికి రాజీనామా చేసి అధిష్టానం పెద్దలు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల, అచ్చం నాయుడుల సమక్షంలో పార్టీ కండువా కప్పుకోవటం పాఠకులందరికీ విదితమే. అప్పటినుండే మంచిదేవ్ దిశ నిర్దేశంతో తిరుపతిరావు ఇతర మండలాల పార్టీ నాయకుల సహకారంతో ఆమె నియోజకవర్గ నలుమూలల కలియ తిరుగుతూ క్యాడర్ను కలుపుకుపోతూ పార్టీ ఆశయాలు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రచారంలో నిమగ్నం మోహిని విషయం విధితమే. ఇటీవల ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా శంఖారావం కార్యక్రమం పేరిట తెదేపా జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన శంఖారావసభల్లో పార్టీకి ప్రజల నుండి వచ్చిన ఆదరణ లోకేష్ ప్రసంగంలో ఉన్న వాగ్భాత్యం పట్టిన భవిష్యత్తు అవసరాల వివరణ ప్రజల్లోకి బలంగా వెళ్లి పార్టీ పట్ల మరింత మద్దతు క్షేత్రస్థాయిలో రావడంతో ఆయన సమావేశాలు స్ఫూర్తి సూపర్ సిక్స్ కార్యక్రమాల ప్రచార అప్పగింతలు నేపథ్యంలో తేజోవతి శంఖారావసభల తర్వాత మరింత హుషారుగా గ్రామాల్లో కలయి తిరుగుతూ అవకాశం ఉన్న ప్రతి చోట తెలుగుదేశం పార్టీ ఉద్దేశాలను మేనిఫెస్టోలను ప్రజలకు వివరిస్తూ పార్టీ పట్ల మద్దతు కూడగట్టడం 10 రెట్లు ఎక్కువైందని నియోజకవర్గ నాయకులు అభిప్రాయపడటం గమనార్హం. ఆమె పర్యటనకు బంజుదేవ్ వర్గీయులు మాజీ ఎంపీపీలు అన్నపూర్ణ, పార్టీ నాయకులు పరమేష్ గోవిందరావు యుగంధర్ ఎం సూర్యనారాయణ పి ప్రసాద్ తదితర కీలక నాయకులతోపాటు నియోజకవర్గంలోని కార్యకర్తలు శ్రేణులు వెంట వస్తుండగా ఆమె ప్రచార హెూరును నియోజకవర్గంలో బాగా పెంచి వ్యక్తిగతంగా పుంజుకుంటున్నారు. కార్యక్రమాలకు మాజీ ఎంపీపీ ప్రతినిధి పెంట తిరుపతిరావు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తూ నియోజకవర్గంలో తెదేపా గెలుపు కోసం అలుపెరగని శ్రమను ప్రదర్శిస్తుండడంతో ఈసారి ఎలాగైనా పార్టీ విజయ బావుటా ఎగరవేస్తుందన్న నమ్మకాన్ని నియోజకవర్గంలో కొంత తెలుగుదేశం వర్గీయులు బలంగా కనిపిస్తుంది. వరుస వరుస కార్యక్రమాలను చేపడుతూ బాబు షూటి భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావలసిన అవసరాన్ని రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు పాలనతోనే ముడిపడి ఉందన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడం స్పష్టంగా జరుగుతున్నాయని ఆ పార్టీకి చెందిన క్యాడర్ సంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.

## పరిశ్రమ సామర్థ్యానికి 40% అదనంగా పెయింట్ పరిశ్రమకు అంతరాయం

### కలిగించడానికి ఆదిత్య బిర్లా గ్రూప్

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్ :బిర్లా ఓపస్ 3 సంవత్సరాలలో రూ. 10,000 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా చేసుకుందికుమార్ మంగళం బిర్లా: "ఆదిత్య బిర్లా గ్రూప్‌కి నిర్వచించే క్షణం, బిర్లా ఓపస్' ప్రారంభం ఆకాంక్ష భారత్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది."విశాఖపట్నం: ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్, శ్రీ కుమార్ మంగళం బిర్లా, తన కొత్త డెకరేటివ్ పెయింట్స్ బ్రాండ్ "బిర్లా ఓపస్" క్రింద ఉత్పత్తులు మరియు సేవలను ప్రారంభించనున్నట్లు ఈరోజు ప్రకటించారు, ఇది 3 సంవత్సరాల పూర్తి స్థాయి కార్యకలాపాలలో రూ.10,000 కోట్ల స్థూల ఆదాయాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఇది వేగంగా విస్తరిస్తున్న రూ.లోకి ఆదిత్య బిర్లా గ్రూప్ ప్రవేశాన్ని సూచిస్తుంది. 80,000 కోట్ల భారతీయ డెకరేటివ్ పెయింట్స్ మార్కెట్, అపూర్వమైన రూ.10,000 కోట్ల ముందస్తు పెట్టుబడితో. బిర్లా ఓపస్ వ్యాపారాన్ని గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తోంది.శ్రీ. ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, "భారతదేశం నేడు చైతన్యం, ధైర్యం మరియు అంతరాయం కలిగించే ప్రవృత్తితో నిండి ఉంది. ఈ భారతదేశం మా పెయింట్స్ వెంచర్ బిర్లా ఓపస్‌లో ప్రతిబింబిస్తుంది. బిల్డింగ్ మెటీరియల్స్ ఎకోసిస్టమ్‌పై ఆదిత్య బిర్లా గ్రూప్ యొక్క లోతైన అంతర్దృష్టి, సంవత్సరాలుగా మెరుగుపరచబడినది, మాకు ఒక ప్రత్యేకమైన వాన్టేజ్ పాయింట్‌ను అందిస్తుంది. బిర్లా ఓపస్, కాబట్టి, పెయింట్ పరిశ్రమను ప్రస్తుత సామర్థ్యానికి 40% అదనంగా మార్చడానికి సిద్ధంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఏ పెయింట్ కంపెనీ ఒక్క షాట్‌లో ప్రారంభించలేదు- ఫ్యాక్టరీలు, కార్యకలాపాలు, ఉత్పత్తులు మరియు సేవలు, మేము చేపట్టబోయే స్థాయిలో. "బిర్లా ఓపస్‌ని ఆదిత్య బిర్లా గ్రూప్ ఇంక్యుబేట్ చేసిన స్కేల్ స్టార్టప్‌గా చూడాలి. ఇది ఒక అంతస్థు మరియు డైనమిక్ సమ్మేళనం యొక్క కందరాలు, విశ్వసనీయత మరియు బ్రాండ్ బలంతో స్టార్ట్-అప్ యొక్క చురుకుదనం, శక్తి మరియు పొదుపును ప్రత్యేకంగా మిళితం చేస్తుంది.బిర్లా ఓపస్ ఉత్పత్తులు 2024 మార్చి మధ్య నుండి పంజాబ్, హర్యానా మరియు తమిళనాడులో మరియు జూలై 2024 నాటికి భారతదేశంలోని మొత్తం 1 లక్ష జనాభా పట్టణాలలో అందుబాటులో ఉంటాయి. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 6,000 పట్టణాలకు వేగంగా పంపిణీని విస్తరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఏదైనా పెయింట్ బ్రాండ్ ద్వారా వేగవంతమైన %d% విశాలమైన పాన్-ఇండియా లాంచ్ అవుతుందిఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ 'బిర్లా ఓపస్' బ్రాండ్ లోగోను కూడా ఆవిష్కరించారు. 'బిర్లా ఓపస్' అనే పేరు ఆదిత్య బిర్లా బ్రాండ్‌కు ఆధారమైన నమ్మకాన్ని కలిగి ఉంది, 'ఓపస్' అందం వ్యక్తిత్వాన్ని సూచిస్తుంది. 'ఓపస్' అనే పదం లాటిన్ పదబంధం "మాగ్నమ్ ఓపస్" నుండి ఉద్భవించింది, ఇది ఒక గొప్ప కళాకృతిని సూచిస్తుంది

# పలకరిస్తూ..సమస్యలు తెలుసుకుంటూ!

### 46వ రోజూ కొనసాగిన ఎంపీ ఎంవీవీ పాదయాత్ర
### అడుగడుగునా ప్రజాదరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్, ఫిబ్రవరి 22: సమస్యల పరిష్కారానికి విశాఖ ఉత్తర వైసీపీ ఇన్‌చార్జి, ఎంపీ ఎంవీవీ జీవీఎంసీ 9వ వార్డులో చేపట్టిన పాదయాత్ర నిర్విఘ్నంగా సాగుతోంది. సమస్యలు తెలుసుకుంటూ, అందర్నీ పలకరిస్తూ ఆయన యాత్ర చేస్తున్నారు. ఆయన పాదయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది.





46వ రోజు గురువారం హనుమంతవాక జంక్షన్‌లోని రామాలయం ప్రాంతంలో కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతి దాస్‌తో కలిసి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో చేస్తున్న పాదయాత్ర విజయవంతమవుతోందని, స్థానికులకు సమస్యల గూర్చి అడుగుతున్నా ఎక్కడా ఏమీ లేవనే అంటున్నారని తెలిపారు. సీఎం జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారని, అందుకు అంతా సమష్టిగా పని చేయాలని చెప్పానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ మహిళలు, వైసీపీ శ్రేణులు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, చైర్మన్లు, పలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఐటీ మంత్రి అమర్‌నాథ్ ఓ బ్రోకర్

### అమర్ చిత్రపటానికి విశాఖలో కోడిగుడ్లతో కొట్టిన టీఎన్ఎస్ఎఫ్ నేతలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్ :** టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యల్ని ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ ఖండించారు. అంతేకాకుండా గురువారం సెవెన్ హిల్స్ కూడలిలో అమర్ చిత్ర పటాన్ని కోడి గుడ్లతో ఆ సంఘం నేతలు కొట్టారు. అనంతరం మంత్రి అమర్ తీరును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. అమర్ ఓ బ్రోకర్ అని, పరిశ్రమల శాఖ మంత్రిగా ఏపీకి ఎన్ని పరిశ్రమలు తెచ్చారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఆయన తెచ్చిన పరిశ్రమల వద్ద మంత్రి అమర్ నించుని సెల్ఫీలు తీసుకుని బయటి ప్రపంచానికి చూపించాలని సవాల్ విసిరారు. తాము గురువారం చేసింది ఓ ట్రైలర్ మాత్రమేనని, టీడీపీ నేతలపై మంత్రి గుడివాడ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇకపైనా తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.




# మేజర్ పోర్టుల కబడ్డీ పోటీలకు విశాఖ పోర్టు ఆతిథ్యం

### క్రీడాభిమానులకు ప్రవేశం ఉచితం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్ ::** కేంద్ర పోర్టులు, నౌక, జల రవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్న అఖిల భారత మేజర్ పోర్టుల ఛాంపియన్ షిప్ పోటీలు ఈ సారి విశాఖలో నిర్వహించనున్నారు. మేజర్ పోర్టులున్న ప్రధాన నగరాల్లో 2023-24కు గానూ వివిధ క్రీడలకు సంబంధించి కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో విశాఖ పోర్టు ఈ నెల 23వ తేదీ నుంచి 25వరకు కబడ్డీ ఛాంపియన్షిప్‌కు ఆతిథ్యమిస్తోంది. దేశం నలుమూలలా ఉన్న మేజర్ పోర్టుల నుంచి క్రీడాకారులు విశాఖ చేరుకుంటున్నారు. పోటీలు తిలకించేందుకు క్రీడాభిమానులకు ఉచిత ప్రవేశమేనని పోర్టు ఆహ్వానిస్తోంది. అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో ఉన్న ఇండోర్ స్టేడియం ఈ పోటీలకు వేదిక కానుందని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి రాత్రి 8వరకు పోటీలుంటాయన్నారు.

### బీజేపీ జిల్లా ట్రేడర్స్ సెల్ కన్వీనర్‌గా 'కురిచేటి'

#### నియామకపత్రం అందజేసిన రవీంద్ర



విశాఖపట్నం, ఫిబ్రవరి 20: బీజేపీ జిల్లా ట్రేడర్స్ సెల్ కన్వీనర్‌గా కురిచేటి రామచంద్ర మూర్తి నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం కురిచేటి మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్నిచ్చిన జిల్లా అధ్యక్షులు రవీంద్రకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎ. కేశవకాంత్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ కె. సుహాసినీ ఆనంద్, బీజేపీ సీనియర్ నాయకులు ఎస్‌వీఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ విశాఖ పార్లమెంట్ కన్వీనర్ ఎస్ఏ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల గృహనిర్భందం



విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్ :: మెగా డీఎస్సీ ప్రకటించాలి..దగా డీఎస్సీ వద్దంటూ కాంగ్రెస్ పార్టీ ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునివ్వగా ఆ పార్టీ నేతల్ని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకున్నారు. గురువారం విజయవాడలో ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా బుధవారం రాత్రి నుంచే నేతల్ని పోలీసులు గృహనిర్బంధాలు చేశారు. విజయవాడ బయల్దేరుతుండగా కూడా అడ్డుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదంటూ ఆ పార్టీ నేలు హితవు పలికారు. మరోవైపు ముందే విజయవాడ వెళ్లిన నేతల్ని అక్కడి పలు చోట్ల పోలీసులు అడ్డుకుని గురువారం తెల్లవారు జాము నుంచే భవానీపురం, పటమట పోలీస్ స్టేషన్లకు తరలించారు. కల్యాణ మండపాల్లో నేతల్ని నిర్బంధించి పోలీసులు పహారా కాశారని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోడదాసు సుధాకర్ తదితరులు ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పార్టీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సురేష్ తదితరులు మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టుల్ని ఖండిస్తున్నామని, అరెస్టు చేసిన నేతల్ని బేషరతుగా విడుదల విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీవారి భక్తులకు టీటీడీ ఝలక్

### ..అకారణంగా ఆర్జిత సేవలు రద్దు

చోడవరం, ఆపద మొక్కుల వాడా..ఆపద్బాంధవా అనుకుంటూ శ్రీవేంకటేశ్వరుడి రూపం చూద్దామనుకుంటున్న భక్తులకు టీటీడీ చుక్కలు చూపిస్తోంది. వెరైటీ కారణాల్ని చూపిస్తూ ఆర్జిత సేవల్ని రద్దు చేస్తోంది. దీంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. చోడవరానికి చెందిన సుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగి భాస్కరరావు (57) తన కుటుంబ సభ్యులతో వచ్చే నెల 10న స్వామి వారి దర్శనం , కల్యాణం కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్నారు. దరఖాస్తు సమయంలో అన్ని వివరాలూ పొందుపర్చినప్పటికీ ఆయన సేవల్ని రద్దు చేస్తున్నట్టు టీటీడీ ప్రకటించింది. దేశం పేరు ఇండియా అని పేర్కొన్నప్పటికీ 'ప్లీజ్ సెలక్ట్ ది వేలిడ్ కంట్రీ నేమ్' అంటూ పేర్కొంది. అదే విధంగా రాష్ట్రం పేరు ఏపీ అని పేర్కొన్నప్పటికీ 'ప్లీజ్ సెలక్ట్ ది వేలిడ్ స్టేట్ నేమ్' అని పేర్కొంది. దీంతో వారంతా హతాశుతులయ్యారు. టీటీడీ నిర్వాకంపై మండిపడుతున్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి భారీ చేరికలు

### విశాఖ 19వ వార్డులో ఎంపీ ఎంవీవీ ఆధ్వర్యంలో తీర్థం
### 100 మందికి పైగా పార్టీలోకి పార్టీలోకి ఆహ్వానించిన ఎంవీవీ



విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్ :: టీడీపీ నుంచి వైసీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 19వ వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్, వాడమోదుల గణేష్ సమక్షంలో గురువారం టీడీపీ నాయకులు తెడ్డు తయిమాన్, మోదు నూకరాజు, పొట్టి అచ్చి, వాదమోదుల శేఖర్ తో పాటు ఇప్పటి వరకు టీడీపీలో కొనసాగిన100 మందికి పైగా అధికార వైసీపీలో చేరారు. లాసన్స్ బే కాలనీ విశాఖ తూర్పు వైసీపీ ఇంచార్జి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆయన కార్యాలయంలో వీరందరికీ పార్టీ కండువా కప్పి అధికార పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. అనంతరం ఎంవీవీ మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసే జాలరిపేట వాసులు వైసీపీలోకి వచ్చారన్నారు. సీఎంను స్ఫూర్తిగా తీసుకుని సీనియర్ నాయకులు కూడా వైసీపీలోకి రావడం సంతోషమన్నారు. కార్యక్రములో వైసీపీ నాయుకులు ఇడుపుగంటి సురేష్, ఒలిశెట్టి జోగారావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రైతు ఉద్యమంపై మోడీ ప్రభుత్వం దాడి

**పలాస, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** రైతులు పండించే పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని కోరుతూ రైతాంగం ఢిల్లీకి శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనపై హర్యానా రాష్ట్రం కానూరి సరిహద్దులో హర్యానా పోలీసులు సాగించిన దుర్మార్గమైన దాడిలో 24 సంవత్సరాల శుభ్ కరణ్ సింగ్ అనే రైతు ఉద్యమకారుడు తీవ్రమైన గాయాలపాలై మృతి చెందాడు. రైతు ఉద్యమం పట్ల బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరికి ఇది నిదర్శనమని యువ రైతు మృతికి కారణమైన పోలీసులపై చర్య తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ఉద్యమ సందర్భంగా ఇప్పటికే ఇద్దరు రైతులు గుండె ఆగి మరణించారు. కేంద్ర ప్రభుత్వం యొక్క ఈ రైతు వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలాస ,కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద అన్ని రైతు, కార్మిక,ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ పి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె మోహనరావు, సి పి ఐ నాయకులు సిహెచ్ సుందర్ లాల్. జిల్లా కార్యదర్శి వి మాధవరావు, లిబరేషన్ నాయకులు, టి సన్యాసి రావు, కాంగ్రెస్ పార్టీ పలాస నాయకులు డా!! డి జీవితేశ్వరరావు,తదితరులు మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించి అమలు చేయాలని,పోరాటంలో చనిపోయిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అన్నం పెట్టే రైతన్నను



అధోగతి పాలు చేసే కేంద్ర ప్రభుత్వాన్ని,దానికి వత్తాసు పలుకుతున్న పార్టీలను భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.సీపీఐ నాయకులు సి హెచ్ వేణుగోపాల్ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె హేమారావుచౌదరి,%ూ×జజుఖ% నాయకులు డి శ్రీనివాస్, పి డి యస్ యు రాష్ట్ర కార్యదర్శి యం వినోద్ కుమార్, ఏ ఐ వై యఫ్ నాయకులు జి భాస్కర రావు, ఉత్తరాంధ్ర పార్టీ నాయకులు యం రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నంలో స్పీడ్ పెంచిన దేశం నేత మాజీ ఎమ్మెల్యే కలమట



**కొత్తూరు, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** పాతపట్నం నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ తన శైలిని మారుస్తూ స్పీడ్ ను పెంచారు. ఇటీవల మండల కేంద్రాలాల్లో క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్ లతో విస్తృత సమావేశాలు నిర్వహిస్తూ గ్రామస్తాయి కేడర్ ను చైతన్యవంతులుగా చేస్తున్నారు. తెలుగు దేశం మేని పేస్టో సూపర్ సిక్స్ ఆరు గ్యారెంటీ లు ఇంటింటి నమోదు కార్యక్రమం ముమ్మరం గా చేపట్టారు. ఓటరు నమోదు కార్యక్రమం పై దృష్టి సారించి బోగస్ ఓటర్లను కొంతమేర తొలగించేందుకు కృషి చేశారు. ఎన్నికల సమయానికి వలస ఓటర్లను పోలింగ్ నాటికి తీసుకొని వచ్చేందుకు గ్రామస్తాయి కార్యకర్తలు తో సంప్రదింపులు జరుపుతున్నట్లు విశ్వాసనీయసమాచారం. గ్రామాల వారీగా వలస ఓటర్లు ఏ ఏ ప్రాంతాల్లో ఉన్నారో వారివివరాలు సేకరించి, ఆయా ప్రాంతాలలో

**- వలస ఓటర్లు పై దృష్టి సారించిన దేశం వర్గాలు**
**- విస్తృతంగా మండల స్థాయి సమావేశాలు నిర్వహణ**
**- అసంతృప్తులను మళ్ళీ తన వైపు త్రిప్పుకొనేందుకు చర్యలు**

వారితో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పోలింగ్ తేదీనాటికి వలస ఓటర్లను రప్పించ దానికి చర్యలు చేపట్టినట్లు విశ్వాసనీయంగా తెలిసింది. నియోజకవర్గం కు చెందిన వలస ఓటర్లను గుర్తించి ఆయా ప్రాంతంలో గల స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసి వారిని టిడిపి కి ఓటు వేసేవిధంగా సంప్రదింపులు జరుపుతున్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఏదైమైన పంచాయితీ ఎన్నికల మాదిరిగా ఎన్నికల క్యాంపైన్ నిర్వహించనున్నట్లు దేశం వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. ఒక్క ఓటు పోకుండా క్యాంపైన్ నిర్వహించాలని పట్టుదలతో పార్టీ వర్గాలు భావిస్తున్నట్లు తెలిసింది.

# పరీక్షల కోసం పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** తాడేపల్లిలోని విద్యా శాఖ కార్యాలయం నుంచి గురువారం ఇంటర్మీడియట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ సౌరబ్ గౌర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమీక్ష నిర్వహించారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు, మార్చి 18వ తేదీ నుంచి నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసి పరీక్షలను తనిఖీ చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని, ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులతో రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షలు జరిగే రోజు 100 మీటర్లలోపు ఉండే జిరాక్స్ సెంటర్లను బంద్ చేయించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఒక నర్సును ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్



జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలను సెల్ ఫోన్ ఫ్రీ జోన్ గా ప్రకటించడం జరిగిందని, కావున ఏ సిబ్బంది కూడా సెల్ ఫోన్ లను ఉపయోగించరాదన్నారు. శ్రీకాకుళం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, డిఈఓ వెంకటేశ్వర రావు, విద్యాశాఖ పరీక్షల సహాయ కమిషనర్ ఆలీఖాన్, ఆర్ఐ ఓ దుర్గా రావు, డివిఈఓ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశం ప్రభుత్వం అవసరం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ అన్నారు. బుధవారం గొండు శంకర్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం పట్టనానికి చెందిన దుంప రెల్లి వీధి ప్రాంతానికి చెందిన సుమారు 20 మంధి యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు వీరందరికీ పార్టీ కండువా తో పార్టీలోకి శంకర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలతో వైకాపా పార్టీని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఈతరణంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు ఎక్కువయ్యాయని పార్టీ కోసం నిరంతరం పని చేస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దానికి నిదర్శనం ఈ పార్టీలో చేరికలే నని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, మాజీ డైరెక్టర్ బొల్ల నాగేంద్ర యాదవ్, నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, ఉత్తరాంధ్ర కళ్యాణ్



రామ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుర్రి మధు, గార మండల పార్టీ అధ్యక్షుడు గొండు వెంకట రమణ మూర్తి, మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు,తెలుగు యువత కార్యదర్శి గోండు శ్యామ్ సుందర్, మాజీ డైరెక్టర్ ముద్దాడ గున్నయ్య, రాయి కిరణ్, పొన్నాడ ప్రసాద్, చెట్టు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం సరే? సిబ్బంది ఎక్కడ?

**సారవకోట, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం రామకృష్ణపురం పంచాయతీలో అంగరంగ వైభోగంగా నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ సారవకోట మండలం రామకృష్ణపురం సచివాలయం మరియు రైతు భరోసా కేంద్రాలు ప్రారంభం చేసి వారం రోజులు గడుస్తున్న కొత్త కార్యాలయలు తాళం వేసి కనబడుతున్నాయి ఎలక్షన్ సమయంలో ప్రజలను మభ్యపెట్టాలని ప్రారంభం చేశారు కానీ క్రొత్త భవనాలలో సిబ్బంది లేరు అని స్థానిక ప్రజలు చెబుతున్నారు గత ఇదేళ్లుగా సచివాలయం మరియు రైతు భరోసా కేంద్రాలు అద్దె (కిరాయి )భవనాలలో నిర్వహించడం అందరికి తెలుసు కానీ ఈ సమయంలో సచివాలయంలు కొన్ని మాత్రమే ప్రారంభించి అవికూడా తెర్వకపోవడం దేనికి అని ప్రజలు అంటున్నారు.




# ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ పడేలా చర్యలు చేపట్టండి

## జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్ ప్రసన్నలత

**కోటబొమ్మాలి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** కక్షిదారులు అందరికీ నోటీసులు జారీ చేసి వారిని ముందస్తుగా ప్రి లోక్ అదాలత్ కి వచ్చేలా చేయాలని, తద్వారా ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులు రాజీ పడేలా చర్యలు చేపట్టాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు జూనియర్ సివిల్ జడ్జి ఆదేశించారు. ఆమె గురువారం కోటబొమ్మాలి కోర్టు ఆవరణలో, కోటబొమ్మాలి సంతబొమ్మాలి , జలుమూరు పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్లో గల అన్ని రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను, ముఖ్యంగా చిన్నచిన్న తగాదాలతో కేసులు పెట్టుకున్న కేసులు ముందుగా పోలీసులు గుర్తించి తక్షణమే పార్టీలకు నోటీసులు ఇచ్చి కోర్టుకు వచ్చేలా చూసి ముందస్తు లోక్ అదాలత్ ద్వారా



చర్చలు జరుపుతామని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు.

# సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ



**నరసన్నపేట, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం సంతపేటవీది, తమ్మయ్యపేట స్కూల్ ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి క్రిష్ణ బాబు, కార్యక్రమ నిర్వాహకులు చీపురు నారాయణ, పట్ట తాగూర్, వండాన లక్ష్మణరావు, రామరాజు, పట్ట శ్రీనివాస్, మెండ నర్సింహులు తోపాటు ముద్దాడ అప్పలనాయుడు అనెం శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి బంగ్లాలో అవుట్

# సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు

## పర్యవేక్షక ఇంజనీరు జాన్ సుధాకర్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఆర్ అండ్ బి బంగళాలో అవుట్ సోర్సింగ్ పద్ధతిపై ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ జాన్ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో రహదారులు భవనముల శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఇన్స్పెక్షన్ బంగళాలో వాచ్ మెన్, శానిటేషన్ పనులు, అటెండర్లు అవుట్ సోర్సింగ్ పద్దతిలో పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు లు కోరియున్నారు. వివరాలు దరఖాస్తు వెబ్ సైటు www.srikakulam.ap.gov.in లో ఉన్నట్లు తెలిపారు. పూర్తి చేయబడిన దరఖా స్తులు ఈ నెల 22(ఫిబ్రవరి) నుండే ధరఖాస్తులను స్వికరిస్తామని, వచ్చే నెల 4వ(మార్చి) తేదీ సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా పర్యవేక్షక ఇంజనీరు సర్కిల్, సాయిబులతోట, స్కూల్ దగ్గర, శ్రీకాకుళంలో అందజేయవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు.

## అంగన్వాడీల పెండింగ్

# బిల్లులు తక్షణమే చెల్లించండి

## సిటు అనుబంధ సంస్థ డిమాండ్



**కొత్తూరు, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణ కోసం పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సి ఐ టి యు )అనుబంధ సంస్థ నేతలు కొత్తూరు సిడిపిఓ ప్రతినిధికి వినతిపత్రం అందజేశారు. 2022 సంవత్సరం నుండి కేంద్రాలకు చెల్లించాల్సిన బకాయలు తక్షణమే చెల్లించాలని యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. యూనియన్ నేతలు కే వి హేమలత, కే లక్ష్మీ, ధనలక్ష్మి, జలజాక్షి, అమ్మాయమ్మ మాట్లాడుతూ 2022 నుండి కేంద్రాల నిర్వహణ బిల్లులు చెల్లించక పోవడం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు స్థానిక ప్రాజక్ట్ అధికారిణి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనట్లైతే మార్చి ఆరవ తేదిన కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని యూనియన్ నేతలు హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీలత, పద్మ, అరుణ జయలక్ష్మి, వరలక్ష్మి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి వేడుకలు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మాజీ పార్లమెంటు సభ్యులు దివంగత కింజరాపు ఎర్రం నాయుడు జయంతి వేడుకలను శ్రీకాకుళం పట్టణముతో పాటు ఎర్రం నాయుడు ఘాట్ నిమ్మాడ, నరసన్నపేట ప్రాంతాలలో ఘనంగా నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కర్యక్రమాన్ని రూపొందించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు శ్రేయోభిలా షులు పై కార్యక్రమములకు హాజరై జయప్రదము చేయవలసినదిగా విజ్ఞప్తి చేసిన కింజరాపు అచ్చన్నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ సభ్యులు.

# విద్యార్థి పురోభివృద్ధికే వైజ్ఞానిక ప్రదర్శన

## శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో సైన్స్ వారోత్సవాలు



**నరసన్నపేట, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** సరైన ఆలోచన,శిక్షణ ఉన్ననాడే ఉత్తమ ఫలితాలు కలుగుతాయని, అందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఆర్ఎంపి వైద్యుల సంఘ కార్యదర్శి ఎస్ ఎం ప్రసాదరావు అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, శాస్త్ర పరిశోధనఆసక్తి చదువుకున్న రోజుల నుంచే పెంపొందించుకోవాడానికి ఇటువంటి వైజ్ఞానిక విద్యా ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలమల భాస్కరరావు అన్నారు. ప్రాక్టికల్ నాలెడ్జ్ ఎంతో అవసరం అని, విద్యార్థులు ఊహ శక్తి అభివృద్ధి చెంది సాధించాలనే నైపుణ్యం పెంపొందుతుందని, విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు వారి పురోభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి విద్యార్థి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని వారిలోని అంతర్గత శక్తిని బహిర్గతం చేయాలని కరస్పాండెంట్ బి. రామారావు అన్నారు. విద్యార్థులు నిర్వహించిన ప్రాజెక్టులను ఆసక్తిగా గమనించిన వివిధ పాఠశాలల విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులుతల్లిదండ్రులు. ఈ కార్యక్రమ నిర్వహణలో సైన్స్ ఉపాధ్యాయులతో పాటు పాఠశాల యాజమాన్య ప్రతినిధులు పాగోటి లక్ష్మి,తర్ర సత్యనారాయణ పాల్గొన్నారు.

17 సూర్య
శ్రీకాకుళం

# రానున్నది టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వమే

## మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** బాబు స్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట పట్టణంలోని 13వ వార్డ్ లో మాజీ శాసనసభ్యులు ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధిలో గల విధుల్లో పర్యటించి ఉమ్మడి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముద్రించిన క్యాలెండర్ మరియు కరపత్రాలను పంపిణి చేస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేసి ప్రస్తుత రాక్షస పాలనకు స్వస్తి పలికి టీడీపీ -జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చెయ్యాలి అని కోరారు. రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది రమణమూర్తి అన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో టిడిపిలో చేరికలు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అరసవల్లిలో శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ గుండ లక్ష్మీ దేవి స్వగృహం నందు రాష్ట వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కోరాడ హరిగోపాల్ పర్యవేక్షణలో నగర్ కళింగ కామటి వర్కింగ్ ప్రెసిడెంట్ కోరాడ రమేష్ ఆధ్వర్యంలో నగర మున్సిపాలిటీకి సంబంధించిన వైశ్య నాయకులు తెలుగుదేశం పార్టీలో చేర డం జరిగింది వారికి టీడీపి పార్టీ కండువలేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిం చ డం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కోఆర్డినేటర్ జామి భీమ శం కరావు, కోరాడ వైకుంతం,రాష్ట వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు శిల్ల శ్రీనివాస్, నగ ర్ బీసీ ప్రధాన కార్యదర్శి తంగుడు చంద్రశేఖర్,బరటం ఈశ్వరరావు ఈశ్వరరావు, గుడ్ల జగ్గారావు (రిటైర్డ్ ఆఫీసర్) ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# రా..కదలిరా.. సభను జయప్రదం చేయండి



**నరసన్నపేట, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** పార్లమెంటరీ నియోజకవర్గ బహిరంగ సభ ఈనెల26న రా..కదలి.. రా సభను విజయవంతం చెయ్యాలని నియోజకవర్గ పరిశీలకులు, మహంతి చిన్నం నాయుడు, మాజీ శాసన సభ్యులు ఇంచార్జ్ బగ్గు రమణమూర్తిపార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. నరసన్నపేట పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీ ముఖ్య నాయకులుతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో రానున్న ఎన్నికల దృశ్య బూత్ పరిధిలో తీసుకోవాలసిన అంశాలు, గ్రామ స్థాయిలో తీసుకోవాల్సిన సమన్వయంపై ఈ సమావేశంలో చర్చించారు, క్లస్టర్ ఇంచార్జు, యూనిట్ ఇంచార్జు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండల కేంద్రంలో

# యం జి ఆర్ క్రికెట్ టోర్నీ

**కొత్తూరు, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి యం జి ఆర్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు యం జి ఆర్ ట్రస్ట్ తెలియజేసింది. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించదానికి ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు యం జి ఆర్ కార్యాలయం వెల్లడించింది. యువతలో ఉన్న ప్రతిభ దేశానికి ఎంతో అవసరమని, దానిని బయట పేట్టే అవకాశం లేకపోవడం వల్ల యువత నిస్పృహ నిరాశ తో కొట్టుమిట్టాడుతోందని నిర్వాహకులు వెల్లడిం చా రు. అటువంటి యువత ముందుకు తీసు కొని రావాలనే ఉద్దేశ్యం తో ఈ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ టోర్నీ ని యువత సద్విని యోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. టోర్నీ లో మొదటి విజేతకు 40,000 వేల రూపాయలు, ద్వితీయ విజేత కు 25,00 వేలు, తృతీయ స్థానం సాధించిన వారికి15,000రూపాయలు యం జి ఆర్ ట్రస్ట్ తెలియ జేసింది.

# సూపర్ సిక్స్ పథకాలతో బగ్గు రమణమూర్తి



**సారవకోట, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం గురువారం ఉదయం 7-00 గంటలు నుండి 10.00 గంటలవరకు నరసన్నపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, టీడీపీ ఇంచార్జి బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు సారవకోట మండలంలో అక్కివలస, గడ్డిపేట, వడ్డీనవలస మరియు వెంకటాపురం, అలుదు గ్రామాల్లో స్వయంగా ఇంటికి వెళ్ళి 150 గృహాలును బాబు సూపర్ 6 పథకాలు "బాట్ యాప్ సంఖరావం" ద్వారా రిజిస్ట్రేషన్ చేయటం జరిగింది.. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు ఆనందరావు, బోర ధర్మారావు, జన నాగరాజు తదితరులు పాల్గున్నారు

# విశాఖలో భారత ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 22 : మిలాన్ - 2024 వేడుకల్లో భాగస్వామ్యమయ్యేందుకు విశాఖ వచ్చిన భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కు ఐ.ఎన్.ఎస్. డేగాలో ఘన స్వాగతం లభించింది. మిలాన్ - 2024 వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఆయన గురువారం ఉదయం 10.22 గం.లకు ప్రత్యేక విమానంలో ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జ్ఞాపికను, పుష్పగుచ్ఛాన్ని అందజేసి, దుస్సాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.అలాగే ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, జిల్లా





కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, అడిషనల్ డీజీ (గ్రేహాండ్స్) ఆర్.కె. మీనా, పోలీస్ కమిషనర్ ఎ. రవిశంకర్, నేవీ కమోడోర్ దిలీప్ సింగ్ తదితరులు ఉప రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. శాసన సభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు), జాయింట్ పోలీస్ కమిషనర్ డా. కె. ఫక్కీరప్ప, అడిషనల్ సీపీ ఆనంద్ రెడ్డి, జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.









# 'భారత ఉప రాష్ట్రపతికి ఆత్మీయ వీడ్కోలు







విశాఖపట్నం, ఫిబ్రవరి 22 : భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కు ఐ.ఎన్.ఎస్ డేగాలో రాష్ట్ర గవర్నర్, నేవీ అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.గురువారం మిలాన్ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన మధ్యాహ్నం 12.30 గం.లకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్నారు. అక్కడ ఉప రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలు నాయుడు, శాసన సభ్యులు పిజివిఆర్ నాయుడు (గణబాబు), పోలీస్ కమీషనర్ డా.ఎ.రవిశంకర్, నేవీ కమోడోర్ దిలీప్ సింగ్, చీఫ్ ఆఫ్ స్టాఫ్ సమీర్ సక్సెనా, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులుఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ఉప రాష్ట్రపతి భారత వైమానిక దళ ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12.42 గం.లకు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.





## స్కౌట్ ఉద్యమ స్థాపకుని ఆశయాలు నెరవేరుద్దాం

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



పెదగంట్యాడ, ఫిబ్రవరి 22 :స్కౌట్ ఉద్యమ స్థాపకులు రాబర్ట్ స్టీవెన్ సన్ స్మిత్ బెడెన్ పావెల్ ఆశయాలను నెరవేర్చేందుకు రాష్ట్రంలోని ప్రతీ స్కౌట్స్ అండ్ గైడ్స్ అభ్యాసకులు నడుం బిగించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సీపిసియార్)సభ్యులు గొండు సీతారాం అన్నారు. గురువారం ఆయన,ఆయన సతీమణి జన్మదినోత్సవం సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్,విశాఖ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో థింకింగ్ డే సెలబ్రేషన్స్ పేరిట పెదగంట్యాడ వేమన ఐటిఐ ప్రాంగణంలో రాష్ట్రంలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ కు వివిధ ప్రతిభా పోటీలు నిర్వహించారు,ఈ పోటీల్లో విజేతలైన వారికి ప్రశంసా పత్రాలు,బహుమతులు అందజేసే కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా గొండు సీతారాం మాట్లాడుతూ స్కౌట్స్ ఉద్యమ స్థాపకులు ఆర్.ఎస్.ఎస్. బెడెన్ పావెల్ 1857 ఫిబ్రవరి 22 న లండన్ లో జన్మించారని అన్నారు,పిల్లల్లో ఆలోచనాత్మక సేవా దృక్పదాన్ని అలవర్చేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ను ఆవిర్భవించేల విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు,భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ వ్యక్తిగత వృద్ధి,బహిరంగ నైపుణ్యాలు,నాయకత్వ అభివృద్ధి,సమాజ సేవ,జట్టు అభివృద్ధి లక్ష్యంగా ముందుకెలుతున్న ఈ సంస్థ రాష్ట్ర స్థాయిలో గవర్నర్,జాతీయ స్థాయిలో రాష్ట్రపతి జారీ చేసే రోవర్స్,రేంజర్సకు బహూకరించే వివిధ ప్రశంసా పత్రాలతో విద్యాసంస్థల్లో కొంత శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని ప్రభుత్వాలు కల్పిస్తుండడం హర్షణీయమని అన్నారు,అలాగే కేంద్ర ప్రభుత్వ,రైల్వే శాఖతో పాటు,ప్రభుత్వ రంగ సంస్థలు ఉద్యోగ నియామకాలకు ప్రత్యేక నోటిఫికేషన్లు,అలాగే ఉద్యోగుల బదిలీల్లో ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుండడంతో ముఖ్యంగా మరింత మంది యువత,ఉద్యోగులు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలో చేరేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక మండల. విద్యాశాఖాధికారి సునీత, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ప్రతినిధులు సనపల డిల్లీశ్వర రావు,కె.ఎల్లయ్య, బొడ్డేపల్లి సంతోష్ కుమార్,స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి దాసరి వేణుగోపాల్,కమిషనర్ అడల్ట్స్ రిసోర్స్ కె.వి.రమణ,జిల్లా కమిషనర్ రోవర్స్ సి.హెచ్.దేశాయ్,జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఎం.హరీష్ కుమార్,లక్ష్మణ స్వామి,జి.వై.నాయుడు,ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌కు ఆత్మీయ వీడ్కోలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 22 : రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు విశాఖపట్నం విమానాశ్రయంలో జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.మిలాన్ 2024 వేడుకల్లో పాల్గొనేందుకు బుధవారంవిశాఖ విచ్చేసిన ఆయన పర్యటన అనంతరం గురువారం రాత్రి 08.45 గం.లకు విమానంలో విజయవాడకు తిరుగు పయనమయ్యారు. ఈ సందర్బంగా ఏ సి.పి నరసింహ మూర్తి, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎం.పోలినాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, తహసీల్దార్ విజయభాస్కర్ తదితర అధికారులు గవర్నర్ కు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## 'పోరాటాలతోనే ప్రభుత్వరంగ సంస్థలను రక్షించుకోవాలి

### ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి




విశాఖపట్నం,ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్: స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థలను ఉద్యమాలతోనే రక్షించుకోవాలని, ఇది విశాఖ ప్రజలకు కొత్తేమీ కాదని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి అన్నారు. సెంట్రల్‌పార్కు వద్ద జరిగిన ఐద్వా బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ షిప్‌యార్డు, బి.హెచ్.పి.వి వంటి అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ కాకుండా ఉద్యమాలు చేసి అడ్డుకున్న ఘనత విశాఖ ఐద్వాకు, ప్రజలకుందన్నారు. అటువంటిది స్టీల్‌ప్లాంట్ ను ఎందుకు రక్షించుకోలేమన్నారు. మోడీ ప్రభుత్వం అమ్మేస్తుంటే రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు శోద్యం చూస్తున్నాయన్నారు. విశాఖలో పేదలకు ఇళ్ళ స్థలాలు లేకపోతే భూ పోరాటాలు చేపట్టి పేదలకు ఇళ్లు ఇప్పించిన ఘనత ఐద్వాకు ఉందని గుర్తుచేసారు. ఆంధ్రరాష్ట్రంలో సారాకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిన ముందుతరం నాయకుల స్ఫూర్తితో మద్యం, గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఉద్యమించడమే కాకుండా దాన్ని ప్రోత్సహిస్తున్న పాలకులకు తగిన బుద్ధిచెప్పాలన్నారు. యుద్దోన్మాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా గళం విప్పిన మహిళ సంఘం స్త్రీల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి రక్షణగా నలబడిరదన్నారు. అంగన్‌వాడీ, ఆశ, మిడ్డేమీల్ కార్మికులకు సంఘాలు పెట్టేందుకు ఐద్వా సహకరించిందన్నారు. విశాఖ ఉక్కును అమ్మేది ఎవడు? కొనేది ఎవడు అని ప్రశ్నించారు. చూడండని మోడీ ప్రభుత్వానికి హెచ్చరించారు. ధరలు పెంచుతున్న ప్రజలు ఆ ధరలకోసం మరిచిపోయేలా రాముడు భజన చేయమంటున్నాడని ఇది మోసకారి తనమన్నారు. దేశంలో మనువాదం కాదు మన వాదం కావాలన్నారు. మోడీ, జగన్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు

## కురుపాం" మార్కెట్ ను సమన్వయంతో అభివృద్ధి చేయండి

### ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం,ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:చైర్మన్ గా తిత్తి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక విశాఖ దక్షిణ నియోజకవర్గం పాత నగరంలో అతి పురాతనమైన బ్రిటిష్ వారితో నిర్మించబడిన కింగ్ ఎడ్వర్డ్ కార్నేషన్ మెమోరియల్ కురుపాం మార్కెట్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు 39వ వార్డు వైసిపి ఇన్చార్జ్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ తిత్తి కృష్ణ సమక్షంలో సభ్యులంతా కలిసి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా మాలవేసి సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యనిర్వాహణాధికారి శేఖర్ బాబు సమక్షంలో చైర్మన్ కృష్ణ, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ కృష్ణ, సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కల్పించిన ఈ అవకాశం, బాధ్యతను సమన్వయంతో పనిచేసి వైసీపీకి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా జగనన్న ఆశయాలు అనుగుణంతో "కురుపాం" మార్కెట్ మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ వైసిపి జెండా మోసి నిస్వార్ధంగా పార్టీకి సేవలందించిన వారందరికీ గుర్తింపు ఇచ్చామని తెలిపారు. ఆశయం కోసం సహనంతో పని చేయండి.. జగన్ హయాంలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు. మళ్లీ 30 ఏళ్లు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. దైవత్వం కలిగిన మంచి నాయకులను గుర్తించి పురాతనమైన "కురుపాం" ప్రసిద్ధిని పెంచేందుకు సభ్యులందరి ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా చైర్మన్ గా తిత్తి కృష్ణను ఎన్నుకున్నారని తెలిపారు. సభ్యులుగా మైలపల్లి ఆదినారాయణ, ముత్తి శ్రీను, నాగల రాజేశ్వరి, పోలవరపు లక్ష్మి, కండిపల్లి ఆదిలక్ష్మి, స్వర్ణ పూడి గాయత్రీ దేవి, కస్పా కుమారి, గారా చిన తాతబ్బాయి నియమితులయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లకార్పొరేటర్లు తోట పద్మావతి, కోడూరు అప్పలరత్నం, స్టేట్ డైరెక్టర్ సబిరా బేగం, నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, లండా రమణ, కదిరి అప్పారావు, రమణమ్మ, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అర్హులందరికీ ప్రభుత్వ ఇళ్ల స్థలాలు

**జిల్లాల వారీ ఇప్పటికే స్థలాల్ని గుర్తించాం**

**త్వరలో కేటాయింపు ప్రారంభం**

**గతంలో ఇళ్లు, స్థలాలు పొందిన వారికి వాటిని రద్దు చేసుకొనే అవకాశం**

**ఒకట్రెండు రోజుల్లో జీవో**

**లే అవుట్ డెవలెప్‌మెంట్ చేసే బాధ్యత ప్రభుత్వానిదే**

**విశాఖ అక్రిడేటెడ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి సజ్జల హామీ**





విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల జీవో ద్వారా న్యాయం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బి.రవికాంత్ ఆధ్వర్యంలో సభ్యుల బృందం గురువారం తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సజ్జలను కలిసి వినతి పత్రం అందజేశారు. విశాఖలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపులో ఇప్పటి వరకు జరిగిన స్థల సేకరణ, దరఖాస్తుల వెరిఫికేషన్ పురోగతి, జర్నలిస్ట్ హౌసింగ్ జీవోలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని సభ్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సొసైటీ ప్రతినిధులు తెలియజేసిన పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారు. జగనన్న ఇళ్ల పథకం ద్వారా సెంటు స్థలం పొందినవారు, గతంలో టిడ్కో ఇళ్లు గాని మరే ఇతర ప్రభుత్వ పథకంలో ఇంటి స్థలం పొందిన జర్నలిస్టులు వాటిని తిరిగి ప్రభుత్వానికి సరెండర్ చేసే విధంగా సవరణ జీవోను ఒకట్రెండు రోజుల్లో విడుదల చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తద్వారా జర్నలిస్ట్ హౌసింగ్ పథకానికి పలువురు జర్నలిస్టులు అర్హులు అవుతారని చెప్పారు. అదే విధంగా స్టేట్ హెడ్ క్వార్టర్స్‌లో పని చేస్తున్న జర్నలిస్టులకు రాష్ట్రంలో ఏ జిల్లాలోనైనా స్థలం పొందేలా ఐచ్ఛిక అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల జీవోకు న్యాయపరమైన చిక్కులేవీ ఎదురవకుండా రూపొందించామని ఆయన వివరించారు.

ప్రక్రియ వేగవంతం

ఏపీ సీఎం వైఎస్ జగన్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల్ని పారదర్శకంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని సజ్జల స్పష్టం చేశారు. వీలైనంత వేగంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వమే లేఅవుట్ డెవలెప్‌మెంట్ చేయడంతో పాటు మౌలిక సదుపాయాల్ని కూడా కల్పిస్తుందని, అందుకయ్యే భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని ఆయన వివరించారు. గతంలో ఈ డెవలెప్‌మెంట్ ఖర్చును సొసైటీలు భరించేవని, ఇప్పుడు అందులోనూ ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్న విషయాన్ని గమనించాలని కోరారు. జిల్లాల వారీ ప్రభుత్వ స్థలాల్ని ఇప్పటికే గుర్తించామని, వీలైనంత త్వరగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది అక్రిడేషన్ లేని వారికి సీనియారిటీ ప్రాతిపదికన స్థలాల్ని కేటాయించే అంశం ముఖ్యమంత్రి జగన్ పరిశీలనలో ఉందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వారిలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి పీ.ఏ.రావు, బొప్పన రమేష్, సీనియర్ జర్నలిస్టు గురునాథ్, విక్రమ్ తదితరులున్నారు

# కరుణించమ్మా.. పార్వతమ్మ..

**- కొప్పెర్ల జాతరకు పోటెత్తిన భక్తజనం**
**- అమ్మవారి ఇలవేల్పు అయిన ఇనుకోటి వారి ఇంటి వద్ద నుంచి అమ్మవారి గుడి వద్దకు ఘట్టాల ఊరేగింపు**



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ప్రాంతం భక్తుల ఆరాధ్య దైవమైన కొప్పెర్ల పార్వతమ్మ జాతరోత్సవం జనజాతరను తలపించే విధం గా సాగింది. గురువారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో పార్వతమ్మను దర్శించుకునేందుకు భక్తులు వేకువ జాబు నుంచే బారులు తీరారు. ముందుగా అమ్మవారిని తొలి దర్శనం చేసుకునేందుకు ఇనకోటి వారి కుటుంబం వారి ఇంటి వద్ద నుంచి ఘటాలతో భాజా భజంత్రీలతో పార్వతమ్మగుడికి చేరుకొని అమ్మవారికి తొలి పసుపు కుంకములతో మొక్కులు చెల్లించారు. అనంతరం అమ్మవారికి ముక్కులు చెల్లించుకునేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వారే కాకుండా విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన వారు కూడా అమ్మవారిని దర్శించుకొని ముక్కులు చెల్లించుకునేందుకు తరలివచ్చారు. అమ్మవారికి అధిక సంఖ్యలో చీరలు పసుపు కుంకాలతో మొక్కుబడులు చెల్లించారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరికీ జిల్లా నేత బొత్స లక్ష్మణరావు తనయుడు చైతన్య బాబు ఆర్థిక సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సర్పంచు శంకబత్తుల సత్తిబాబు సమక్షంలో నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తాగునీటి సదుపాయాలను కూడా కల్పించారు. ఆలియా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని కూడా మెరుగుపరిచే విధంగా సర్పంచ్ సత్తిబాబు చర్యలు చేపట్టారు. అలాగే జాతరకు విచ్చేసిన భక్తులకు ఆలియా పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రణస్థలం మండలం నెలివాడ, పూసపాటిరేగ మండలం ఇరుకొండ గ్రామాలకు చెందిన వారు నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకు న్నాయి. విజయనగరం కు చెందిన సారంగధర బుర్రకథ ప్రేక్షకులను కనువిందు చేశాయి. ఆలయ పరిసర ప్రాంతమంతా విద్యుత్ కాంతులతో వెలుగులు జిమ్ముతూ జాతరకు వచ్చిన భక్తజనాన్ని కనువిందు చేశాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు నడుమ ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో జాతరోత్సవం ప్రశాంతంగా జరిగింది.

# అయోధ్య రామయ్య సన్నిధికి యువత సైకిల్ యాత్ర

**- తునిలో 20న ప్రారంభమైన యాత్ర పూసపాటిరేగ హైవే మార్గం గుండా పయనం**
**- సైకిల్ యాత్రలో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు**



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అయోధ్య రామయ్య ఆలయానికి కొన్ని వందల సంవత్సరాల తర్వాత కల నెరవేరడంతో హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షణ ధ్యేయంగా తూర్పుగోదావరి జిల్లా తుని కి చెందిన ప్రసన్న వర శివకుమార్, రాజు, శివ కుమారులు కలిసి అయోధ్యకు చేరేందుకు సైకిల్ యాత్ర కు శ్రీకారం చుట్టారు. ఈ సైకిల్ యాత్రను ఈనెల 20న తునిలో అక్కడ ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ సైకిల్ యాత్ర పూసపాటిరేగ హైవే మార్గంగా 120 కిలోమీటర్ల మేర చేరుకుంది. పూసపాటి రేగలో కూడా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఈ యువత సైకిల్ యాత్రకు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని పరిరక్షణ ధ్యేయంగా, సనాతన ఆచారాలను కాపాడే ఉద్దేశంతో ప్రారంభించడం వెనుక ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆధునిక కాలంలో మతమార్పిడులు ఎక్కువగా కొనసాగుతున్నాయని వాటిని నిరోధించడం తో పాటు హిందూ ధర్మంలో ఉన్న మాధుర్యాన్ని సైకిల్ యాత్రలో ఉన్న తాము పలువురికి తెలియజేసే ఉద్దేశంతోనే ఈ యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సైకిల్ యాత్ర ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, చత్తీస్గఢ్ మీదగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య చేరుకుంటుందని స్పష్టం చేశారు. 1570 కిలోమీటర్ల మేర సాగనున్న ఈ యాత్ర మార్చి 20 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మితమైన శాకాహార నియమాలతో జై శ్రీరామ్ జై శ్రీరామ్ నినాదాలతో ఈ యాత్రను పూర్తి చేయనున్నట్లు సైకిల్ యాత్రలో పాల్గొంటున్న యువత పేర్కొన్నారు.

# వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి



**రామభద్రపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వాలంటీర్లు వందనం కార్యక్రమంలో బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని ఉత్తమ సేవాలందించిన వాలంటీర్లుకు ఆయన చేతులు మీదుగా సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర,అవార్డులను అందజేసి దుశ్శాలువతో వాలంటీర్లును సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా వాలంటీర్లు వ్యవస్థ రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికె దక్కుతుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలుకు చేరవేస్తున్న వాలంటీర్లు సేవలు అభినందనీయమని వాలంటీర్లు సేవలను కొనియాడారు. వాలంటీర్లు పనితీరును పరిగణనలోకి తీసుకుని అవార్డులు ప్రధానం చేస్తున్నామని తెలిపారు.సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్లు,గ్రామ నాయకులతో కలిసి సమన్వయంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా పురస్కారాలు అందుకున్న వాలంటీర్లుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి,జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్,వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్యుమ్ నాయుడు, వైఎస్ ఆర్ యువజ న మండల అద్యాక్షుఏ కేనాధు పిఏసిఎస్ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్, వైసీపీ నాయకులు దర్రు పైడిరాజు,కనిమేరక అప్పారావు, నాడీమిటి సత్యం కామేసెరవు పాల్గొన్నారు.

# కింతలిలో పిండ మార్పిడి పద్ధతి ద్వారా పశువులకు గర్భధారణ ఇంజక్షన్



**మాడుగుల, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో రాష్ట్రీయ గోకుల మిషన్‌లో భాగంగా పిండ మార్పిడి పద్ధతి ద్వారా దేశవాళి, మేలు జాతి పశువులను అభివృద్ధి చేయడం కోసం రాష్ట్రంలో మొదటి సారి ప్రయోగాత్మకంగా సంకర జాతి పశువులలో అద్దె గర్భంగా తీసుకొని (సరోగసి పద్ధతి ) రాష్ట్రంలో వేరు వేరు ప్రాంతాలలో ఈ పిండ మార్పిడి పద్ధతిని ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిలో భాగంగా మాడుగుల మండలం కింతలి వల్లాపురం పశు వైద్యాధికారి డా. నరేష్ ఉమ్మడి విశాఖ జిల్లా తరపున నెల్లూరు జిల్లా చింతలదీవిలోని కామధేను ప్రాజెక్టులో శిక్షణకు పంపడం జరిగింది. ఈ పద్ధతిలో ఒక పిండం ప్రయోగ శాలల ఉత్పత్తి చేయడం కొరకు సుమారు 5వేల వరకు ప్రభుత్వం ఖర్చు చేసి పాడి రైతులకు ఉచితంగా అందించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మాడుగుల మండలంలో మేలైన సంకర జాతి పశువులను గుర్తించి వాటిలో ఈ పిండ మార్పిడి పద్ధతి చేయడం జరుగుతుంది. ఈ పద్ధతిలో మొదటి సారిగా కింతలి గ్రామంలో దామరౌతు రాజునాయుడుకి చెందిన సంకర జాతి జెర్సీ పశువునకు ఒంగోలు జాతి పిండాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఒక మేలు జాతి పశువును కృతిమ గర్భధారణ ద్వారా పొందాలంటే సుమారు 12 సంవత్సరాలు పడుతుంది. కానీ ఈ పిండ మార్పిడి పద్ధతి ద్వారా మేలైన జాతులను మనం 3 సంవత్సరాల వ్యవధిలోనే పొందగలం. అలాగే అంతరించి పోతున్న జాతులను కూడా మనము అభివృద్ధి చేయగలమని తెలిపారు. మొదటిసారిగా మన మాడుగుల మండలంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది కాబట్టి పాడి రైతులు ఈ విధానం ద్వా రా పిండ మార్పిడి కొరకు మీ దగ్గరలోని రైతు భరోసా కేంద్రంలోని పశు వైద్య సహాయకుడిని కానీ లేదా పశు వైద్య శాలను కానీ సంప్రదించాలని మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు తెలియజేశారు.

## ఏటిగైరంపేటలో వలంటీర్లకు
# వందనం కార్యక్రమం



**గొలుగొండ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏటిగైరంపేట సచివాలయం వద్ద గురువాం వలంటీర్లకు వందనం కార్యక్మమం నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్లకు సేవా పురస్కారాలను అందజేశారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బీసీ సెల్ సెక్రెటరి పాము చినఅప్పలనాయుడు, జిల్లా వైసీపీ యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ సుర్ల రమ, స్కూల్ కమిటీ చైర్మన్ సింగంపల్లి సూరిబాబు, మాజీ ఉప సర్పంచ్ రాజాన కృష్ణ, నాయకులు, పంచాయతీ కార్యదర్శి సాధనాల అప్పారావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

## చెత్త సేకరణకు 21వేల
# డస్ట్ బిన్‌లు మంజూరు



**మాకవరపాలెం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో చెత్త సేకరణకు డస్టబిన్‌లు అందజేస్తున్నామని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ జాన్‌లింకన్ తెలిపారు. స్వచ్చ గ్రామాలే లక్ష్యంగా మండలానికి 21వేల డస్ట్‌బిన్‌లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వీటిని మండలంలోని 31 పంచాయతీల్లో ప్రజలకు పంపిణీ చేసేందుకు గాను మండల పరిషత్ కార్యాలయం నుంచి ఆటోలపై తరలించామన్నారు. ప్రజలంతా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ఈ బుట్టల్లోనే వేస్తే పారిశుద్య కార్మికులు వచ్చి తీసుకెళ్తారని తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలన్నారు.

## సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో
# ఐ.టి ప్రాక్టికల్ పరీక్షలు



**రామభద్రపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష వారి ఆదేశం మేరకు పదవ తరగతి విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి) పరీక్షలకు 52 మంది హాజరైనట్లు ప్రధానోపాధ్యాయులు కే కామేశ్వరరావుతెలిపారు. ఐటి ఇన్స్ట్రక్టర్ టి. కిరణ్ కుమార్ విద్యార్థులకు ఐటి పాఠాలను బోధించారు. ఈ పరీక్షకు భారతదేశ వ్యాప్తంగా పరిశీలనా బృందాన్ని నియమించారు. శ్రీ అజయ్ కుమార్ రోయ్ (బీహార్) అన్ కుష్ సింగ్ (జారండ్) పరీక్షల విధానాన్ని పరిశీలించడానికి వచ్చారు. విద్యార్థులు చక్కగా శిక్షణ పొందారని పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి ఎం మురళీధర్ తెలిపారు. వారి వెంట సీనియర్ ఉపాధ్యాయులు కె. దాలినాయుడు కూడా ఉన్నారు. శత శాతం ఫలితాలు సాధించగలమని ఐటీ ఇన్స్ట్రక్టర్ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పత్రికా స్వేచ్ఛను కట్టడి చేస్తున్న వైసీపీ: గద్దె

**చీపురుపల్లి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను నియంత్రించేందుకు దాడులకు పాల్పడుతుందని మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన గురువారం మాట్లాడారు. ఆంధ్ర జ్యోతి ఫోటో గ్రాఫర్ పై దాడి, ఈనాడు దినపత్రిక కార్యాలయంపై దాడి చేయడం పై ఆయన మండి పడ్డారు. ఈ సంఘటనలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. పత్రికా కార్యాలయంపై కాటసాని రాంభూపాల్ రెడ్డి దగ్గర వుండి దాడి చెయ్యడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. చేసిన తప్పులను, అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేసే సంస్కృతి దేశంలోని ఏ రాష్ట్రంలో లేదని ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే వుందన్నారు. ఓటమి భయంతోనే వైసీపీ నాయకులు ఈ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య వాదులంతా ఇటువంటి సంఘటనలను ముక్త కంఠంతో ఖండించాలని, కేంద్ర ప్రభుత్వం కూడా ఇటువంటి సంఘటనలపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం



**రేగిడి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలం లింగాలవలస గ్రామానికి చెందిన కొంకి గౌరీశ్వరికి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చెక్కు ను గురువారం మాజీ కేంద్ర పాలక మండలి సభ్యులు పావల వలస రాజశేఖరం, ఎంఎల్ సి పాలవలస విక్రాంత్, రాజాం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి తలే రాజేష్ లో చేతుల మీదుగా అందజేశారు.గ్రామానికి చెందిన కొంకి లక్ష్మణరావు ఇటీవల రైలు ప్రమాదంలో మరణించారు.ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి ని స్థానిక నాయకులు ఎంఎల్ సి పాలవలస విక్రాంత్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్సి చొరవతో సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయించి చెక్కును మృతుని భార్య గౌరీశ్వరికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపిలు టంకాల అచ్చెన్నాయుడు వావిలపల్లి జగన్మోహన్ రావు, సర్పంచ్ లు లెంక రాంబాబు, కెంబూరు వెంకటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# 48వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన -కె.కె రాజు



**అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వార్డు ఇందిరానగర్ -2,3 ప్రాంతంలో 32లక్షల 66వేలు రూపాయల వ్యయంతోలి సామాజికభవనం మరియు ఓపెన్ జిమ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం 48వార్డు ఇంచార్జ్ నీలిరవి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు,48వార్డు నాయకులు కుమార్ బెనర్జీ,శంకర్ రావు రాజుబాయ్, కోటేశ్వరరావు, రాజు, పద్మ,హేమంత్, జూన్సన్, భూలోక, కనక మహేష్, జాగరపు అప్పారావు, పార్వతి, భరత్, సత్తాడ అప్పారావు, గీత, పార్వతి గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై, పత్రికా కార్యాలయాల
# దాడులు చేయడం దారుణం



**మాడుగుల, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో జర్నలిస్టుల మీద, పత్రిక కార్యాలయం మీద దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాడుగుల టీడీపీ, జనసేన నాయకులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఇది వైసీపీ రౌడీల రాజ్యానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యానికి పత్రికలు అనేవి మూల స్తంభాలు వంటివని, అలాంటి వ్యవస్థపై స్వేచ్ఛను హరించి దౌర్జన్యం చేస్తూ రాక్షసానందం పొందడం కోసం ఈ వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న దాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి మనిషికి ఉన్న వాక్ స్వాతంత్రాన్ని హరించడం అనేది దీనిపై సమగ్ర విచారణ జరిపి కోర్టులు కలుగజేసుకొని కట్టడి చేయకపోతే భవిష్యత్తు అంధకారంగా తయారయ్యే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేవుడు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# కూలిన కాలువ నిర్మాణ పనులు

**జేఈ ఆదేశాల మేరకు పునర్నిర్మాణ పనులు**



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలోని కని మెట్ట పంచాయతీ గుండపరెడ్డి పాలెం గ్రామంలో చేపట్టిన కాలువ నిర్మాణ పనులు కూలిపోవడంతో తిరిగి పునర్నిర్మాణ పనులను చేపట్టారు. పంచాయతీ నిధులతో 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి గ్రామ ప్రధాన వీధిలోని 15 అడుగుల మేర బంగారమ్మ గుడి వరకు పనులు చేపట్టారు. కాలువను ప్రొక్లైనర్ యంత్ర సహాయంతో పనులు నిర్వహించారు. చేపట్టిన సిమెంటు కాంక్రీట్ వర్క్ తో కాలు నిర్మాణ పనులు చేపట్టగా మట్టి కూరుకుపోవడం వల్లే కాలువ బెర్మ్ కూలిపోవడం జరిగిందని తిరిగి మరమత్తు పనులు చేపడుతున్నట్టు ఉప సర్పంచ్ కూనిసెట్టి గోవిందరావు తెలిపారు.

# కాలువ నిర్మాణ పనులకు అవరోధాలు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటిరేగలో కాలువ నిర్మాణాలు లేకపోయినప్పటికీ మురుగు నిల్వలే దర్శనమిస్తున్నాయి. మురుగు నిల్వలు లేకుండా కాలువ నిర్మాణాలు చేపట్టేందుకు చాకలి వీధిలో పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టగా తమ ఇళ్ళ ముందు నుంచి కాలువలు నిర్మాణాలు చేపట్టేందుకు వీలు లేదంటూ కొందరు అడ్డుకోవడంతో పనులు నిలిచిపోయాయి. దీనితో ముందు వరసను ఉన్న వారు కాలువ మురుగునీరు తమ ముందు గుంటల్లో నిలిచిపోవడంతో పలు రోగాల బారిన పడుతున్నామని కాలువ నిర్మాణ పనులు చేపట్టాల్సిందేనంటూ ప్రజా ప్రతినిధులను ఆశ్రయించి ఒత్తిడి తెచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. కొంతమంది కాలు నిర్మాణాలు చేపట్టమని చెబుతుంటే మరికొందరు మాత్రం తమ ఎల్లముందు నుంచి కాలువ నిర్మాణాలు చేపట్టేందుకు ససేమీరా అంటూ అడ్డుకోవడంతో చేపట్టాల్సిన పనులు నిలిచిపోయాయి.

# నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవం



**అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు వెంకటేశ్వర కాలనీ ప్రాంతంలో 57 లక్షల 70వేల రూపాయల వ్యయంతోలి 2500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం జీవీఎంసీ 43వార్డు కార్పొరేటర్ పి.ఉషాశ్రీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, కె.కె రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా భాద్యతలు స్వీకరించిన తరువాత ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలులో భాగంగా మౌలిక వసతులు కూడా కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని అలాగే ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా అంగనవాడి కేంద్రాలు మరియు సామాజిక నూతన భవనాలను కూడా నిర్మిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు,కాయల శ్రీనివాస్, కాయల పోలీస్, ఠాగూర్, సురాబత్తుల తిరుపతి ,బైరా వెంకట్, బాధ శ్రీనివాస్, సిర్రా లక్ష్మణ్, కంచు పద్మశేఖర్, మట్టా రాణి, బంగారమ్మ, కోలా లక్ష్మి, కుమారి, జక్కంపూడి సత్తిబాబు, నరసయ్య, కోటి, అప్పన్న, సత్తిబాబు, మన్మధరావు, సతీష్, బీమా, సన్యాసిరావు,రంజాన్ వల్లి, యం.గోపి, నేతల కుమార్ స్థానిక నాయకులు సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, మహిళాలు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌కు ఎమ్మెల్యే పాల్గొనకు కృతజ్ఞతలు

**పెదబయలు, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్సార్సీపీ పంచాయతీ రాజ్ వింగ్స్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డికు, అరకువాలీ శాసనసభ్యులు చెట్టి. పాల్గుణ కు ప్రత్యేకమైన ధన్యవాదములు కృతజ్ఞతలు గంపరాయి సూరయ్య తెలుపారు అదేవిధంగా రాష్ట్రంలో 2024 సంవత్సరం నికి జరుగు సర్వత్రిక ఎన్నికల్లో తన వంతు కృషి చేసి వైస్సార్సీపీ పార్టీ గెలుపు కృషి చేస్తానని తెలిపారు పెదబయలు మండల సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకుడు గంపరాయ్ సూరయ్యకు పార్టీ గుర్తించి పంచాయతీరాజ్ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేపట్టడంతో వైస్సార్సీపీ శ్రేణులు హర్షం వెక్తం తెలియజేసారు.

# రావణాపల్లిలో వలంటీర్లకు వందనం కార్యక్రమం



**గొలుగొండ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** రావణాపల్లి గ్రామ సచివాలయం వద్ద గురువారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన సేవరత్నలు శ్రీను, రమణమ్మ, సూర్యకుమారి, భారతి, నూకరత్నం, బాలకృష్ణలకు ఒక్కొక్కరికి రూ.15వేలు, ప్రశంసాపత్రం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కిలపర్తి పెద్దిరాజు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, కొమిరా సర్పంచ్ అల్లు రాజుబాబు, మాజీ పీఏసిఎస్ అధ్యక్షులు కొల్లు అప్పలనాయుడు, కొల్లు రాము, మడగల పైడియ్య, కొల్లు గంగునాయుడు, కొల్లు లోవరాజు, ఆళ్ల రాజుబాబు, పంచాయతీ కార్యదర్శి సాధనాల అప్పారావు, సచివాలయం సిబ్బంది నవీన్, అనూష, లక్ష్మి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గొలుగొండ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం ఏటిగైరంపేట వద్ద గురువారం ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. నర్సీపట్నం నుంచి చింతపల్లి వెళ్తున్న ఆర్టీసి బస్సు ఏటిగైరంపేట వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొయ్యూరు మండలం గుమ్మడివానిపాలెం గ్రామానికి చెందిన కాకర సంజీవరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎల్ఐపి అమలుపై రాష్ట్ర బృందం సంతృప్తి



**అరకులోయ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లోని పాఠశాలల్లో అమలవుతున్న లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం (ఎల్ఐపి) ను పరిశీలించిన రాష్ట్ర లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం( ఎల్ఐపి) ప్రత్యేక బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ ఎల్ఐపి ప్రత్యేక బృంద సభ్యులు రెండు గిరిజన మండలాల పరిధిలోగల పాఠశాలల్లో అమలు చేస్తున్న లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ను అన్ని కోణాల్లో క్షుణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు పలు సూచనలు చేశారు. తరగతి గదిలో టీచింగ్ పీరియడ్, ప్రాక్టీసు పీరియడ్లను ఎల్ఐపి స్టేట్ టీం మెంబెర్స్ పి.ఈశ్వరరావు, సి హెచ్.ఎన్.దొర పరిశీలించారు. చదవడం, రాయడం చతుర్విధ ప్రక్రియల్లో విద్యార్థులు వెనుకబడి ఉండడాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రత్యేక బృంద సభ్యులు వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించి లెర్నింగ్ ను మెరుగు పరచాలని సూచించారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట ప్రోగ్రాం ను సమర్థవంతంగా అమలు చేసేలా ఉపాధ్యాయులకు సభ్యులు తగు సూచనలు చేశారు. అంతేకాకుండా సభ్యులు ఎల్ఐపి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన 15 పాఠశాలల్లో అమలు చేస్తున్న లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ను రాష్ట్ర ప్రత్యేక బృంద సభ్యులు పరిశీలించినట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి పి.భారతిరత్నం, భీమిలి డైట్ ప్రిన్సిపాల్ సుధాకర్, ఎస్ ఆర్ జీలు రమేష్ రావు, రాంబాబు, బాలాజీ, శంకరరావు, కోఆర్డినేటర్ కూర్మారావు, సీఆర్పీలు వాసుదేవ్, మాణిక్యం, రమేష్, శ్యాంసుందర్, బాబురావు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# షటిల్ క్రీడలో ప్రతిభ చూపిన సాయి ని అభినందిస్తున్న ఎమ్మెల్యే

## : సోదరుడు వేణుగోపాల్ నాయుడు



**బొబ్బిలి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగినటువంటి ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలలో షటిల్ క్రీడలో జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో ప్రతిభ చూపించి నటువంటి బాడంగి మండలంకు చెందిన గొట్టాపు సాయి మరియు సాయితేజలను గౌరవ శాసన సభ్యులు వారి సోదరులు శంబంగి వేణు గోపాల నాయుడు గౌరవ పురస్కారాలు అందజేశారు. భవిష్యత్తులో ఇంక ఉన్నతమైన ప్రతిభను కనబరిచి ఉన్నత స్థానాలకు వెళ్ళాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఓ పి.రవికుమార్,అడ్వకేట్ రుంకాన ప్రసాద్ పీడి వెంకట నాయుడు మరియు కోచ్ బాబ ఉన్నారు.

# కృష్ణ మాస్టారు విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన బేబి నాయన



**తెర్లాం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఎగిరెడ్డి కృష్ణ మాస్టారు గ్రామానికి చేసిన సేవలు చిర స్మరనీయమని తెలుగు దేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జి బేబి నాయన శ్లాఘించారు. గురువారం ఉద్దవొలు గ్రామంలో స్వర్గీయ కీర్తి శేషులు ఎగిరెడ్డి కృష్ణ మాస్టారు విగ్రహా ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ మాస్టారు గ్రామానికి అందించిన సేవలు కొనియాడారు. ఎన్నొ అభివృద్ధి కార్య క్రమాలు నిర్వహించి ప్రజలు కు అనితర సాధ్యమైన రీతిలో సేవలు అందించి అమరులయ్యారు. రానున్నరోజుల్లో అతని కుటుంబానికి అండగా నిలిచి ఏ విధమైన సహాయం కావాలన్నా ఎలాంటి సమస్యలు తీర్చాడాన్నికైన తాను సిద్ధంగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. కార్య క్రమంలో ఆయనతో పాటు టి.డి.పి నాయకులు మర్రాపు యుగంధర్ అమరాపు సురేష్ పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ గి రెడ్డి కృష్ణ మాస్టారు సేవలు అద్వితీయం

## కృష్ణ మాస్టారు విగ్రహ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే శంబంగీ



**తెర్లాం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** కీర్తి శేషులు స్వర్గీయ ఎగిరెడ్డి కృష్ణ మాస్టారు గ్రామానికి ఎనలేని సేవలు అందించి గ్రామాభి వృద్ధికి కంకణం కట్టుకుని గ్రామాన్ని ఒకే తాటి పైన నడిపించి సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి అని బొబ్బిలి ఎమ్మెల్యే ఎస్ వి చిన అప్పల నాయుడు కొనియాడారు. గురువారం ఉద్ద వోలు గ్రామంలో స్వర్గీయ ఎగిరెడ్డి కృష్ణ మాస్టారు విగ్రహ ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ యువజన సంఘం అధ్యక్షుడు గా రాజకీయ లో ప్రేవేసించి ఎనలేని కీర్తప్రతిష్టలు తెచ్చుకుని అమరులయ్యారు. అతని ఆశయాలకు అనుగుణంగా ప్రజలు ఈనాడు నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించడం అతని గొప్పతనాన్ని నిదర్శనమని అభివర్ణించారు. అతని కుటుంబానికి ఎ అవసరం వచ్చిన ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందుబాటులో ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల గుండెల్లో ఉన్నట్టే మామదిలో కూడా అతను చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన తన మనసులో మాట వెల్లడించారు. అలాగే జెడ్ పి టి సి ప్రతినిధి జి రామారావు మాట్లాడుతూ కృష్ణ మాస్టారు ఆయన భౌతికంగా లేకపోయినా మనగుండే ల్లో నిండి ఉన్నారని శ్లాఘించారు. కార్య క్రమంలో తొలుత కృష్ణ మాస్టారు భార్య జోగమాంబా విగ్రహ ఆవిష్కరణ చేయగా ఎమ్మెల్యే పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్య క్రమంలో వారితో పాటు వైసిపి నాయకులు మర్రాపు జగన్నాథం తెంటు సత్యం నాయుడు పలువురు అధికారులు అనధి కారులు గ్రామ సర్పంచ్ పెద్దలు యువత కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి, ఇసుక గ్రావెల్ అక్రమ తరలింపులు!



**వంగర, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలో గ్రావెల్ ఇసుక,మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాఎదేచ్చుగా అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా సాగుతున్నాయి.అడిగే వారు లేక ప్రభుత్వ అనుమ తులుకానీ,ఏమి లేకుండా ఇష్టాను సారంగా వీటి తరలింపు జరుగు తుంది.ఏవిధంగా ఎవరికి ఎప్పుడు అవసరం అయిన చో ఎవరి ఇష్టం వచ్చినట్లు ఏ అనుమతులు ఇక్కడ అవసరం లేనందున ఈ ఇసుక,గ్రావిల్,మట్టి తవ్వకాలుకు అడ్డూ,అదుపూ లేక పోవటం వల్ల ఎవరికి ఏది అవసర మైనానూ ఇష్టం వచ్చినట్లు అక్రమంగా తరలించుకు పోతున్నా సంబంది త అధికారులు ఎవ్వరూ పట్టించుకోవటం లేదన్న ది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వంగర మండలంలోని ల కింజంగి, ఇరువాడ మద్యను గల వేఘావతి నదిలో పట్ట పగలు వందలాది ట్రాక్టర్లతో అను నిత్యం అధికార పార్టీ నాయకుల అండదండలతోఇసుకను తరలిస్తున్నారన్న విమర్శలున్నాయి.వేకువ జామున 4 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకూ ఇరువాడ, కింజంగి రెండు రేవుల నుండి అక్రమ ఇసుక తరలింపు జరుగు తున్నా పట్ట పగల రాత్రి అనకుండా మండలంలో అక్రమ ఇసుక ను ట్రాక్టర్లతో ఎదేచ్చగాతరలిస్తున్నారు. ఎటువంటి అనుమతులులేకుండా,ఇష్టానుసారంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నప్పటికీ ఏఒక్కరూ పట్టించు కోక పోవటం తో ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు రోజుకు వందలాది ట్రాక్టర్లు తో ఇసుకను తరలిస్తున్నారు. మండలంలో గల నాగావళి, వేఘావతి, సువర్ణ ముఖీ నదుల నుంచినిత్యం అక్రమంగా తర లించుకుపోతున్నారు.మండలంలో కింజంగి ఇరువాద గ్రామాల మధ్యనున్నటు వంటి వేఘావతి నది నుంచి ఇటు కింజంగి వద్ద గ్రామం మీదుగా ప్రతీరోజూ ఇసుక అక్రమరవాణా కు అడ్డ అదుపూ లేకుండా పోతోంది. అంతే కాకుండా ఆ వేఘావతి నుండియే కొన్నేళ్లుగా ఇసుక అక్రమ రవాణా జరుగు తుంది. వందలాది ట్రాక్టర్లు తో పెరుగుతున్నప్పటికీ సంభందిత అధికారు లకు జాడ కనిపించలేదు. దీంతో ఎల్లవేళలా అక్రమ ఇసుక తరలింపు సాగుతోంది. అంతే కాకుండా నాగావళి నది నుండి ఓనె అగ్రహారం,సంగాం వద్ద ను గల రేవుల నుండినాటుబల్లుతో ఆగ్రామ సమీపాన అను నిత్యం ఇసుక ను ట్రాక్టర్ల తో పెరుగు తున్నారు.రాత్రి లేదు,పగల అనే తేడాలేకుండా చుట్టూ ఉన్నటువంటి గ్రామాలవారు ఈ అక్రమ ఇసుకను తరలిస్తూ జేబులు నింపుకొంటున్నా ఏ ఒక్క అధికారియంత్రాంగం పూర్తిగా పట్టించుకోక పోవటంవల్ల పోటా,పోటీగా ఇసుకను తరలిస్తున్నప్పటకీ అడిగే నాధుడే కరువయ్యారు. అంతేకాకుండా నాగావళి నది నుండియే వీఈఆర్ పేట,శివ్వాం తలగాం రేవుల నుండిఅక్రమార్కులు ఇసుకతరలింపుకు అడ్డూ, అదుపూ లేదు.దీంతో ఎటువంటి ప్రభుత్వ ఇసుక రేవులు లేక పోయినా, అక్రమార్కులు స్వంత ఇసుక రేవులను ఏర్పాటు చేసుకొనిరోజుకు వందలాది ట్రాక్టర్ల అక్రమ ఇసుక పెరకవలు చేసి లక్షలాది రూపాయలుతో జేబులు నింపుకొని దర్జాగా ఇసుక ను విక్రయిస్తున్నారు. మరి ఈ అక్రమ ఇసుక తరలింపు ను ఒక్క శాఖాది కారి కూడా పట్టించు కోక పోవటం పట్లా సర్వత్రా అధికారుల పై మండిపడు తున్నారు.మైన్సు,తదితర అధికారులు ఎప్పుడు అక్రమ ఇసుక తరలింపు నిలుపు చేస్తారో! ఎవరు చేస్తారో నని వేచిచూస్తున్నారు.ఇదిలా ఉండగా మండలంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు, తరలింపు నిత్యం జరుగుతున్నాయి. మండలంలో మెట్టమగ్గూరు, ఓనె అగ్రహారం, వంగర,కొండచాకరాపల్లి, కొప్పర వలస, బంగారు వలస,చిన రాజులగుమ్మడ,వీవీ అర్ పేట,తదితర గ్రామాల్లో గ్రావెల్ కొండలున్నాయి.కొండలను గత కొన్నేళ్లుగా ఇష్టాను సారంగా తవ్వకాలు చేసి నిత్యం పెరుగు తున్నప్పటకీ ఈ మండలంలో అధికారులకు కానీ, సంబందిత జిల్లా అధికారులు ఎవ్వరూ ఎటువంటి చర్యలుతీసుకుంటా మన్న ఆలోచన ఏ ఒక్కరిలో కలగక పోవటం తో అక్రమార్కులు గ్రావెల్ విక్రయాలతో ,జేబులు నపుకొంటున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు ట్రాక్టర్లతో తరలించుకు పోతున్నారు. లోతట్టు. ప్రాంతాల ను ఎత్తు చేయటానికి, ఇటుక తయారు చేసి విక్రయాలు చేసి,ఇటు ఇటుక తయారీ దారులు, అటు జేసీబీ ఓనర్లు, ట్రాక్టర్ అధినేతలు జేబులు నింపు కొంటున్నారు.ఎవరికి మట్టి అవసర మయితే వెంటనే జేసీబీ నిర్వాహకులు మద్దువలస ప్రభుత్వ భూముల్లో,అంతే కాకుండా నాగావళి, సువర్ణ ముఖీ నది పరివాహక ప్రాంతలల్లో రాత్రింబవ ళ్ళు ఏదేచ్చుగా తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో విక్రయిస్తు న్నారు.ఈ మండలంలో ఇసుక,గ్రావెల్,మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమ తులు లేకుండా ఎదేచ్చుగా గ్రావిల్,ఇసుక,మట్టి ఏదో ఒకటి నిత్యం తరలిస్తునే ఉంటారు.ఈ మండల పరిదిలో నాగావళి, సువర్ణముఖీ,వేఘావతి నదుల్లో పుస్కల మైన ఇసుక లభించటం తో అనునిత్యం ఇసుక ఏదో ఒక నదినుండి అక్రమా ర్కులు ఇసుకను తరలిస్తున్నారు.అంతే కాకుండా గ్రావెల్ కొండలు అధికంగా ఈ మండలంలో ఉన్నన్ని ఎక్కడా లేక పోవటంతో, ఈ మండలం చుట్టూ ఉన్నటువంటి మన్యం పార్వతీపురం జిల్లా కు సంబందించిన బలిజిపేట,వీరఘట్టం,గరుగుబిల్లి, రేగిడి,రాజాం మండలాలకు సంబందించిన వివిధ గ్రామాల్లో రోడ్లు,ఇల్లు,తదితర పనులకు తరలిస్తుంటారు. మట్టి అంటే మండల పరిధిలో బాగాలోతుగున్న పొలాలను ఎత్తు చేయటానికి, ఇటుకలు తదితర వాటిని తయారుచేసి,ఇల్లు, భవనాలు తదితర అన్ని పనులకు ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా అన్ని రకాలుగా ఈ మూడింటినీ తరస్తున్నప్పటకీ పట్టించుకొనే దాతే లేరన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గ్రావిల్ తవ్వకాలు వల్ల కొండలు పిండియి పోతున్నాయి.వీటిని అడ్డుకొనే వారెవ్వరో, ఎప్పుడో, వేచి చూడాలి. మరి జిల్లా అధికారులు మండల అధికారులు కిమ్మనకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో మరి వారికే తెలియాలి మరి.

# 24న వైసిపి నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం



**అరకులోయ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఈనెల 24వ తేదీ శనివారం అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గస్థాయి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ పరిశీలకురాలు శోభా.హైమావతిదేవి, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, హుకుంపేట జెడ్పిటిసి సభ్యుడు రేగం. మత్స్య లింగం తెలిపారు. అరకులోయ మండల కేంద్రంలో వారిద్దరూ విడివిడిగా గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ పాల్గొంటారని వారు చెప్పారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తప్పనిసరిగా సమావేశంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. వైసిపి నియోజకవర్గస్థాయి కార్యకర్తల విస్తృత సమావేశానికి ముందు మండలంలోని పద్మాపురం వి రిసార్ట్స్ లో పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలతో గురువారం సమావేశమైనట్టు శోభా. హైమావతిదేవి, రేగం మత్స్య లింగం తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సమావేశంలో కార్యకర్తలకు విజ్ఞప్తి చేసినట్టు వారు చెప్పారు. మనస్పర్ధలు విడనాడి, వైసీపీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని సమావేశంలో పాల్గొన్న గవర్నర్ కోట ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు, ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ, విశాఖపట్నం ఉమ్మడ జిల్లా పరిషత్ చైర పర్సన జల్లిపల్లి.సుభద్ర పిలుపునిచ్చినట్టు వారు తెలిపారు. వైసిపి బలపరిచిన అభ్యర్థి ను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కు కానుకగా ఇవ్వాలని సూచించారన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్టు శోభా. హైమావతిదేవి, రేగం. మత్స్య లింగం తెలిపారు.

# విద్యార్థుల్లో దేశ భక్తి పంపొందించటాని కే స్కాట్స్ గైడ్స్ ఉపయోగపడతారు

## డిప్యూటీ కలెక్టర్ సుధాకర్



**వంగర, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో దేశభక్తి జాతీయ బావం పెంపోందించేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడతాయని డిప్యూటీ కలెక్టర్ కె. సుధాకర్ అన్నారు. గురువారం నాడు వంగర మాస్టర్స్ మైండ్స్ హై స్కూల్లో ప్రపంచ స్కౌట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ."బాల బాలికలలో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించి వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి ప్రారంభించబడిన ఉద్యమం బాలభట ఉద్యమంగా వివరించారు. ఈ ఉద్యమంలో బాలుర బృందాలను "స్కౌట్స్", బాలికల బృందాలను "గైడ్స్" అని అంటారన్నారు. అయితే పిల్లలలోని సహనం, స్నేహశీలత, ఉత్సాహం, పట్టుదలలను చూచిన పవల్ ఈ ఉద్యమాన్ని యుద్ధాల తర్వాత కూడా కొనసాగించారన్నారు.ఉద్యమంలో చేరిన పిల్లలకు సేవా పద్ధతులను అనుసరించి శిక్షణ ఇస్తారని వీరికి ఈతకొట్టడం, వంతెనలు, రోడ్ల నిర్మాణం, ప్రథమ చికిత్స పద్ధతులను నేర్పుతారుగా తెలిపారు.ఆయుధాలు లేకుండా వీరు కేవలం ఒక కర్రను మాత్రమే ధరిస్తారనీ, వీరికి సైనికుల వలె ప్రత్యేక దుస్తులు మెడలో ఒక స్కార్ఫ్ ఉంటుందన్నారు. ఈ ఉద్యమంలో విద్యార్థులందరూ స్వచ్ఛందంగా చేరాలి. సత్యం పలకడం, కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవడం, రోగగ్రస్తులకు సేవచేయడం, పోలీసు వ్యవస్థకు అత్యవసర సమయాల్లో సాయపడటం ద్వారా బాలభటులు సమాజసేవ చేయవచ్చునన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించి న పిరమిడ్ విన్యాసాలు పలువురు ఆశక్తిగా తిలకించారు. 'బాల భటుల బృందాలు తమ నైపుణ్యాలు ప్రతిభాపాటవాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భముగా విశ్రాంత మండల విద్యాశాఖాధికారి యలకల వెంకట నాయుడు స్కౌట్స్ ఉపాధ్యాయులు రెడ్డి ఈశ్వర రావు ఘనంగా సన్మానించి సత్కరించారు. వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ బి 'ఈశ్వర రావు యాజమాన్యం సభ్యులు పాల్గొన్నారు.

# 150 కిలోల గంజాయి పట్టివేత: నిందితులు అరెస్ట్



**అరకులోయ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న విలువైన గంజాయిని పట్టుకున్నట్టు అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రుద్రశేఖర్ తెలిపారు. స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్రాష్ట్రం ఒడిస్సా నుంచి అరకులోయ మీదుగా ఉత్తరప్రదేశ్ కు తరలిపోతున్న 150 కిలోల గంజాయిని స్వాధీనపరచుకొని, నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు ఆయన చెప్పారు. గంజాయి అక్రమ రవాణాకు వినియోగించిన లారీ, కారు, ద్విచక్ర వాహనాన్ని సైతం సీజ్ చేశామన్నారు. అరకులోయ మండలానికి చెందిన ఇద్దరు గిరిజనుల సహాయ, సహకారాలతో ఉత్తర ప్రదేశ్ కు చెందిన మరో ఇద్దరు యువకులు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ పట్టుబడ్డారని ఆయన చెప్పారు.సుమారు మూడు లక్షల రూపాయల విలువ గల గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేశామన్నారు. మండల కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సుంకరమెట్టలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో గంజాయి పట్టుబడిందని ఆయన చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి నలుగురు నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్టు ఆయన తెలిపారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు అరకులోయ మండలం, లోతేరు గ్రామానికి చెందిన పాంగి. శ్యామ్ గణేష్, తురాయిగుడ గ్రామ వాస్తవ్యుడు కొర్ర. కోగేశ్వరరావు, ఉత్తరప్రదేశ్ కు చెందిన రాంబాబు ఇలియాస్ యాదవ్, బీరేంద్ర అను పేరు గల నిందితులను రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించినట్టు అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రుద్రశేఖర్ చెప్పారు. విలేకరుల సమావేశంలో స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచాలి

## ఏ డి ఏ మధుసూదన రావు



**పాచిపెంట, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** రైతులు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచి తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించి అధిక దిగుబడులు సాధించే విధంగా పంటల ప్రణాళికలను రూపొందించుకోవాలని సాలూరు వ్యవసా య సహాయ సంచాలకులు మధుసూదన్ రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమీకృత నీటి పారుదల మరియు జీవన వనరుల అభివృద్ధి పథకం లో గ్రామస్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం పాంచాలి రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ వరి నాటే విధానాన్ని వీడి తక్కువ నీటితో అధిక దిగుబడులు వచ్చే డ్రం సీడర్ విధానాన్ని అవలంబించాలని అన్నారు. ఈ విధానంలో 6 వెలు రూపాయలు ఖర్చు తగ్గుతుం దని, సమయం ఆదా అవుతుందని నీతి వినియోగం సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ విధానంలో 15 కిలోల వరి విత్తనాన్ని 24 గంటల పాటు మండే కట్టి మొలక వచ్చిన విత్తనాన్ని నేరుగా దమ్ము చేసిన మరియు చదును చేసిన పొలంలో చల్లుకుని ఆరవ రోజున కలుపు మందు ప్రీటీలా క్లోర్ లేదా సాతి కలుపు మందులలో ఒకదానిని 20 కిలోల పొడి ఇసుకలో కలుపుకుని చల్లుకుంటే సరిపో తుందని తెలిపారు. ఆ తర్వాత సాంప్రదాయ వరి విధానం లాగే పండించుకోవచ్చు అని తెలిపారు. అలాగే చెరువులో ఉన్న నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచాలంటే పిల్ల కాలువలు ఏర్పాటు చేసుకోవాలని గట్ల మీద కూరగాయలు మరియు కంది విత్తనాలు నాటుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పెంచుకోవచ్చునని అన్నారు. చెరువులో అజొల్ల పెంచడం ద్వారా ఎకరానికి ఐదు కిలోల వేసి వరి పంటకు కావాల్సిన నత్రజనిని అందించడమే కాకుండా కలుపును నివారించవచ్చని తెలిపారు. పశువులకు బెల్లంలో కలిపి అజుల్లాను తినిపించడం ద్వారా పాలలో వెన్న శాతం పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు, వి ఏ ఏ శ్రీను మరియు సి ఆర్ పి ఎల్ ఎన్ తిరుపతి నాయుడు మరియు రైతులు పాల్గొన్నారు.

## నేడు పల్స్ పోలియో

# కార్యక్రమంపై సమావేశం

## వైద్యాధికారి డాక్టర్ సాగర్ వర్మ వెల్లడి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మార్చి3 న నిర్వహిం చనున్న పల్స్ పోలియో కార్య క్రమాన్ని విజయ వంతం చేసేం దుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వ హించడం జరుగు తుం దని మం దల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కయనీ కరోతు సాగర్ వర్మ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లా దారు. ఐదేళ్లలోపు పిల్లలం దరికీ మార్చి 3న జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలను వైద్య సిబ్బంది వేయడం జరుగుతుం దన్నారు. ఈమేరకు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఆయా గ్రామాల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లక్ష్యానికి మించి పల్స్ పోలియో చుక్కలు వేయించా లని సిబ్బం దిని కోరారు. ఇందుకు సంబంధించి కార్యచరణ సిద్ధం చేయడం జరుగుతుం దన్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వ యంతో కార్యక్రమం విజయవం తం చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేస్తున్నామని డాక్టర్ సాగర్ వర్మ తెలిపారు.

## రాజపాత్రునిపాలెం సచివాలయ

# పరిధిలో గ్రామ సందర్శనం

### అనంతరం సచివాలయ భవనం ప్రారంభించిన



**కొత్తవలస, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలం, రాజపాత్రునిపాలెం గ్రామా న్నీ సందర్శించిన శృంగవరపుకోట శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు నాలుగున్నర సంవత్సరాలలో పేద ప్రజలు సంక్షేమం అభివృద్ధియే లక్ష్యంగా జగనన్న పాలనా అందించారు. ఇచ్చిన మాట ప్రకారం జగనన్న నవరత్నాలు అమలు చేసారు. నవరత్నాలు ద్వార ఇంటి స్థలాలు, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, రైతు భరోసా, బీసీ నేస్తం, వంటి పథకాలు ద్వార ఏ ప్రభుత్వం చెయ్యలేని అభివృద్ధి జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత జరిగింది అని పేర్కొన్నారు. అనంతరం సచివాలయ భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం పల్లెప్రజలకు అందించాలనే సంకల్పంతో జగనన్న సచివాలయ వ్యవస్థను స్థాపించారు. ప్రతి గ్రామంలో సచివాలయ భవనాన్న నిర్మించి వాలంటీర్ వ్యవస్థ ద్వార అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా కులం, మతం, పార్టీతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్ర భుత్వం ప్రభుత్వం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నీలంశెట్టి గోపమ్మ, నెక్కల శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, మండల ఇంచార్జి బొంతల వెంకటరావు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, కొత్తవలస సర్పంచ్ మచ్చా ఎర్రయ్య రామస్వామి, గొరపల్లి రవి, పాత్రుడు, రామన్న పాత్రుడు, పూసర్ల రఘు, కారుమూరి కృష్ణ, సూరిబాబు, బాలరాజు, గొల్లలపాలెం రాము నాయుడు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, వాలంటీర్లు, ముఖ్యనాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..

# నాటు సారాతో పట్టుబడిన వాహనాలు వేలం

## పాలకొండ డి ఎస్ పి జీ వి కృష్ణారావు సమక్షంలో వేలం నిర్వహణ



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో నాటుసారా తో పట్టుబడ్డ వాహనాలను గురువార%శీ% పోలీస్ స్టేషన్ ఆవరణలో పాలకొండ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జీ వి కృష్ణారావు సమక్షంలో వేలం వేశారు. ఆయా గ్రామాల పరిధిలో నాటుసారా, మద్యం సీసాలను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగిం దన్నారు. గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు వాహనాలు చిన మేరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు వాహనాలను గురువారం డి ఎస్ పి జీ వి కృష్ణారావు సమక్షం లో వేలం వేశారు. పార్వతీపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిర్ణయించిన ధరకు పైబడి వేలం పాటను పాడాలని వేలం పాటలో పాల్గొన్న దలచిన వారికి స్థానిక ఎస్సై వై అమ్మనరావు ముందుగా తెలియ జేశారు. వేలంపాటలో వాహనాలు దక్కించుకున్న వారికి వాహనాలను అందజేయడం జరిగిందని ఎస్సై అమ్మనరావు చెప్పారు. ఈ కార్య క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్ ఎన్ ఈశ్వరరావు, జి రాము తదితరపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 24,25 తేదీల్లో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు జిల్లా పర్యటన

## బొబ్బిలి, విజయనగరంలో కోర్టు భవనాల శంకుస్థాపనకు హాజరు

**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ పమిడిఘంటం శ్రీనరసింహ, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ధీరజ్ సింగ్ ఠాకూర్ సహా పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ఫిబ్రవరి 24, 25 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. వారితో పాటు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు కూడా జిల్లాలో పర్యటిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. జిల్లా జడ్జి వెల్లడించిన పర్యటన కార్యక్రమం ప్రకారం ఈనెల 24న మధ్యాహ్నం 2.45 గంటలకు న్యాయమూర్తులు విశాఖ నుంచి బొబ్బిలి చేరుకొని మధ్యాహ్నం 3.00 గంటలకు రూ.40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నాలుగు కోర్టు భవనాల సముదాయానికి శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. అనంతరం 4 గంటలకు వేణుగోపాలస్వామి ఆలయాన్ని న్యాయమూర్తులు దర్శిస్తారని వెల్లడించారు. సాయంత్రానికి విజయనగరం చేరుకుంటారు. 25న ఆదివారం ఉదయం 9.30 గంటలకు విజయనగరంలో రూ.99.2 కోట్లతో నిర్మించనున్న జిల్లా కోర్టు భవనాల సముదాయానికి శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడనున్నారు. మధ్యాహ్నం 1.00 గంటలకు విజయనగరం నుంచి బయలుదేరి విశాఖ చేరుకుంటారని తెలిపారు.

# శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు దృఢశంకల్పంతో పని చేయాలి

## -మొబిలైజేషన్ ముగింపు వేడుకల్లో - జిల్లా ఎస్పీ ఎం.దీపిక



**విజయనగరం క్రైమ్, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అర్మెడ్ రిజర్వు మొబిలైజేషన్ ముగింపు సందర్భంగా గురువారంపోలీసు పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన పరేడ్ కు జిల్లా ఎస్పీ ఎం.దీపికముఖ్య అతిథిగా హాజరై, ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక, మాట్లాడుతూ – కొద్ది రోజుల్లో నిర్వహించే సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో, ధృఢ సంకల్పంతో పని చేయాలని, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే చెక్ పోస్టుల్లో పని చేసే సిబ్బంది మరింత అప్రమత్తంగా, సమర్థవంతంగా పని చేయాలని, అక్రమ రవాణకు పాల్పడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాల పునర్విభజన తరువాత ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని, ఎంతో సంయమనంతో పని చేసి, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేసి రాబోయే ఎన్నికల్లో కూడా పని చేయాలని, శాంతియుతంగా, స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణకు కృషి చెయ్యాలని జిల్లా ఎస్పీ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల వ్యక్తిగత, ఉద్యోగ సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, చర్యలు చేపట్టదాంతో, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, పలువురు రిజర్వు ఇనపెక్టర్లు, సిఐలు, అర్.ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాదర్‌బాబా వలీ 65వ సూఫీ సుగంధ మహోత్సవంలో సిరిసహస్ర



**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విజయనగరం బాబామెట్ట లో జరుగుతోన్న హాజరత్ సయ్యద్ షహిన్ షా బాబా ఖాదర్ వలీ 65వ సూఫీ సుగంధ (ఉరుసు) మహోత్సవంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వై.యస్.ఆర్.సి.పి. రీజనల్ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) పాల్గొన్నారు . గురువారం ఖాదర్ వలీ బాబా దర్గాకు చేరుకున్న సిరి సహస్ర (సిరమ్మ)దర్గా మరియు దర్బార్ షరీఫ్ నిర్వాహకులు ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ గారు పకీరు మేళ తాళాలతో సిరమ్మకు సాదర స్వాగతం పలికారు. అనంతరం దర్గా ఆచారం మేరకు శాలువాతో సత్కరించారు .ఈ రోజు ఉరుసు యొక్క 3 వ రోజు సందర్భంగా ఖుల్ షరీఫ్ చందనోత్సవం లో ప్రత్యేక దర్శనం కల్పిస్తూ బాబా వారికీ చాదర్, పువ్వులు, సమర్పించారు . సిరి సహస్ర ఖాదర్ బాబా దర్గాకు చాదర్ మరియు స్వీట్స్ తీసుకునివెళ్ళి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం మేళ తాళాలతో జెండా ఆవిష్కరించారు. నిర్వాహకుల ఖలీల్ ఉల్లా షరీఫ్ గారి సోదరు లు మహమ్మద్ ఖ్వాజ బాబా వారితో ప్రత్యేక ఉరేగింపుగా తీసుకు వెళ్లి సిరమ్మ చేతితో నిత్యాన్న దాన కార్యక్రమాన్ని ప్రారంబించి , అందరికి బాబావారి మహా ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు . వారందరితో కలిసి తానూ కూడా ప్రసాదం ను స్వీకరించారు. అనంతరం అక్కడ ఉన్న మహిళలు , పిల్లలుతో సరదాగా మాట్లాడారు. ఖాదర్ బాబా దర్బార్ నిర్వాహకులు ప్రార్ధనలు నిర్వహించి, ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సిరిసహస్ర మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా బాబా ఉరుసు ఉత్సవంలో భక్తజనం పాల్గొనడం విశేషమన్నారు. ఎక్కడా,ఎన్నడూ జరగని విధంగా ఖాదర్ బాబా దర్గాలో నిత్యాన్నదాన క్రతువు జరగడం మహా అద్భుతమని ఆమె అభివర్ణించారు. బాబా వారి దయతో ప్రజలంతా సుఖః సంతోషాలతో ఉండాలని సిరి సహస్ర ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు,సెక్రటరీ జాకీర్ హుస్సేన్, సభ్యులు జగదీష్, శివ, చందక శ్రీనివాస రావు , అభిరామ్, త్రినాద్, సాయి, నవీన్, హేమంత్, భాస్కర్, రాకేశ్, గిరి, చిన్నారావు, దక్షిణ మూర్తి, దర్గా నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తన బలమంతా ప్రజలే : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** తన బలమంతా ప్రజలేనని, ఆ బలంతోనే ప్రజాసేవను చేస్తున్నానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పునరుధ్ఘాటించారు. ఈరోజు కోలగట్ల స్వగృహంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు రామేశ్వరపు రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా క్యాలెండర్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆవిష్కరించారు. అనంతరం సంఘ సభ్యులు నుద్దేశించి మాట్లాడుతూ తనకున్న బలం ప్రజలనని, ఆ బలంతోనే ప్రజాసేవను కొనసాగిస్తున్నానని అన్నారు. మరోసారి శాసనసభ్యునిగా గెలిపించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చారు. ఐదేళ్ల తన పదవీకాలంలో నగరానికి సరికొత్త అందాలను తీర్చిదిద్ద గలిగానని చెప్పారు. మారుమూల ప్రాంతాలలో సైతం సీసీ రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పించానని చెప్పారు. ప్రతిపక్షం ఏమీ చేయలేకనే తనపై వ్యక్తిగత ఆరోపణలకు దిగుతోందన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని తామడుగుతుంటే, అభివృద్ధి చేయలేక ఓట్ల అడగడానికై ప్రజల ముందుకెళ్లడానికి వారికి ముఖం చల్లడం లేదని ప్రతిపక్షాన్ని ఉద్దేశించి అన్నారు. నాయీ బ్రాహ్మణులు ఎప్పుడు తనకు మద్దతుగానే నిలిచారని మిగిలి ఉన్న అన్ని సమస్యలను కూడా మరోసారి శాసనసభ్యునిగా గెలిచిన తర్వాత పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కురువాడ సూరిబాబు, ఉప్పిడి సత్యనారాయణ, బందారు శ్రీనివాసరావు, కాదులూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు కొలతలు ఇచ్చి ఉపాధి పనులు చేయించాలి

## కొంకడిరంలో ఉపాధిపనులు పరిశీలించిన ఎంపీడీవో సూర్య నారాయణ



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నిర్దేశించిన వేతనం గిట్టుబాటు అయ్యేలా ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు ముందస్తు కొలతలు ఇచ్చి వేతనదారు లతో పనులు చేయించాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అన్నారు. ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను ప్రతిరోజు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ కుమార్ నిశాంత్ కుమార్ ,దుమా పిడి రామచంద్రరావు, ఆదేశించిన నేపథ్యంలో మండల పరిధిలోని కొంకడి వరం గ్రామంలో జరుగు తున్న సాగునీటి చెరువు అభి వృద్ధి పనులను గురువారం ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొన్న వేతనదారులకు సంబంధించిన పనులను పరిశీలించారు. అయితే ముగ్గురు వేతన దారులు పేరున వేరే వాళ్ళు పనులకు హాజరైన విషయ మును ఎంపీడీవో సూర్యనా రాయణ గుర్తించారు. ఇకపై ఒకరికి బదులు ఇంకొకరు పనులకు హాజరైతే చర్యలు తప్పవని క్షేత్ర సహాయకులకు హెచ్చరించారు. అదే విధముగా ప్రస్తుతం ఎండల తీవ్రత పెరుగుతున్నందున ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం కల్పించడంతోపాటు నీడ ఉండేలా టెంట్లు వేయించాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకం పనుల్లో 5000 మంది వరకు వేతనదా రులు పనుల్లో పాల్గొంటున్నా రని అయితే రోజుకు 5800 మంది వరకు వేతనదారులు పనుల్లో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సూర్య నారాయణ చెప్పారు. ఈ పరిశీలనలో మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, జె ఈ దొడ్ల శ్రీనివాస రావులు పాల్గొన్నారు.

# గురుప్రసాద్‌కు జాతీయ ప్రతిభా పురస్కారం



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి.సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ చేతుల మీదుగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ జాతీయ ప్రతిభా పురస్కారాన్ని స్వీకరించారు. రాజమండ్రిలో ప్రకాష్‌నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాల్‌లో ఫిలాంత్రోపిక్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ అద్దంకి రాజా ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో గోదావరి కళాదర్బార్ పేరిట వేడుకలు నిర్వహించారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అధ్యక్షత వహించగా, ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ కార్యదర్శి యం బాలగంగాధర్ తిలక్, రాజమండ్రి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కుడుపూడి పార్థసారథి, తెలంగాణా కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ పగిడిపల్లి రాజారావు, శ్రీ విజ్ఞానవేదిక అధ్యక్షులు చెఱుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో విభిన్నరంగాలలో కృషి చేస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతిభావంతులకు పురస్కారాలను ప్రదానం చేసారు.

# పల్లె పల్లెకు జనసేన



**డెంకాడ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి లోకం మాధవి డెంకాడ మండలం మోపాడు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జనసేన మేనిఫెస్టో మరియు సిద్ధాంతాలు అదేవిధంగా పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రభుత్వ స్థాపనకు తమ వంతు సహకారం అందించాలని గాజు గ్లాసు పై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లోకం మాధవి నికోరడం జరిగింది లోకం మాధవి గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుత ప్రభుత్వం కానీ పాలకులు గానీ ప్రజలను పట్టించుకోవడంలేదని గ్రామాలలో నిరుద్యోగ సమస్య అదే విధంగా ఉంది మరియు డ్రైనేజీ త్రాగునీరు పరిస్థితులు అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని వాపోయారు.

# ఘనంగా ముగిసిన ఖాదర్ బాబా గంధ మహోత్సవాలు

## - భక్తులకు తబరుక్ ప్రసాదాలు పంపిణీ - బాబా దర్గాను దర్శించుకున్న భక్తులు



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** సూఫీ సెహన్షా హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా 65వ ఉరుసు మహోత్సవాలు గురువారం దర్గాలో జరిగిన సలామ్ ఖుల్ షరీఫ్ తో ముగిశాయి. మూడు రోజుల పాటు ఘనంగా జరిగిన ఈ ఉత్సవాల్లో దేశ నలుమూలల నుంచి అశేష సంఖ్యలో విచ్చేసిన భక్తులు ఖాదర్ బాబా దర్గాలో సుగంధ, చాదర్ సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సూఫీ పరంపర మహనీయులను స్మరించుకుంటూ విశ్వ శాంతి కోసం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనేక మంది ప్రముఖులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ కు విచ్చేసి బాబాకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల్లో ఎక్కడా ఎటువంటి అవంచనీయ ఘటనలు తలెత్తకుండా జాతీయ సమైక్యతకు అద్దం పట్టేలా నిర్వహించడంలో ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి సఫలీకృతులయ్యారు. హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి ప్రేమిక, శిష్య బృందం అహర్నిశలు శ్రమించి భక్తులకు అవసరమైన సేవలను అందించారు. మూడు రోజుల పాటు నిర్విఘ్నంగా నిర్వహించిన భారీ లంగర్ ఖానాలో లక్షల మంది భక్తులకు దివ్య అన్న ప్రసాదాన్ని అందించారు. సూఫీ పీఠాధిపతి హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి అధ్యాత్మిక వారసుడు, సజ్జాద నషీన్ ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా ఖాదరి విశ్వ శాంతిని కాంక్షిస్తూ, ప్రేమ తత్వాన్ని ప్రభోదిస్తూ భక్తులకు తమ సందేశాన్ని అందించారు. స్థానిక అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, ప్రెస్ అండ్ మీడియా ఉత్సవాలకు తమ సహకారాన్ని అందించారని దర్గా దర్బార్ ధర్మకర్త ఖలీల్ బాబు తెలిపారు. అందరి సమష్టి కృషితో బాబా వారి ఉరుస్ విజయవంతమైందని పేర్కొన్న ఆయన అందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తవలస మండలం వాలంటీర్లకు అభినందన కార్యక్రమం

## ఎమ్మెల్యే కడుబండి



**కొత్తవలస, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోగురువారం "వాలంటీర్లు కు వందనం" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పేదలకు మంచి చేసే యజ్ఞంలో ప్రభుత్వ సేవలను, సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబమునకు అందజేస్తున్న గ్రామ వాలంటీర్ల సేవలు చిరకాలం కొనసాగేలా వాలంటీర్లుని ప్రోత్సహించేదుకు ఉత్తమ సేవలను అందించిన వాలంటీర్లను సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర పురస్కారాల ద్వారా వరుసగా నాల్గవ ఏడాది సత్కరించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశమే గర్వించే విధంగా ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారని తెలిపారు. సూర్యుడి కంటే ముందుగా వాలంటీర్లు, ... వృద్దులు, వికలాంగులు, వితంతువుల ఇళ్లకు వెళ్లి ఫించన్లు అందచేస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా కరోనా సమయంలో సేవ చేయని విధంగా వాలంటీర్లు సేవ చేశారన్నారు. లంచం అనే మాట లేకుండా వారి ఇంటి వద్దకే వెళ్ళి వారి సమస్య ను తీరుస్తున్నారన్నారు. జగనన్న సైనికులుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్లు నిలిచారని వారిని ప్రశంసించారు. వాలంటీర్లుని ప్రోత్సహించేదుకు ఉత్తమ సేవలను అందించిన వాలంటీర్లను సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర పురస్కారాల ద్వారా వాలంటీర్లుకి ఇంతవరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని ఈ సంవత్సరం మరింత పెంచి అందిస్తున్నా జగనన్న నీ మల్లి ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ రమణయ్య పంచాయతీ కార్యదర్శులు నీలంశెట్టి గోపమ్మ, నెక్కల శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, మండల ఇంచార్జి బొంతల వెంకటరావు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, కొత్తవలస సర్పంచ్ మచ్చా ఎర్రయ్య రామస్వామి, మదిన అప్పల రమణ గొరపల్లి రవి, పాత్రుడు, కటకాపల్లి సర్పంచ్ పీతల కృష్ణ. తుమ్మకపల్లి సర్పంచ్ విరోతి కొండలరావు. వెంకన్న పాత్రుడు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉల్లి భద్ర సచివాలయంలో ఆధార్ సేవలు

## ఆధార్ సెంటర్ వద్దప్రత్యేక శిబిరం



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలుకు సంబం ధించి ప్రత్యేక శిబిరమును నిర్వహిస్తున్నారు. ఉల్లిభద్ర గ్రామంలోని గ్రామ సచివాలయంలో నాలుగు రోజుల పాటు ఆధార్ కేంద్రాల వద్ద ప్రత్యేక శిబిరములను నిర్వహిస్తు న్నామని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని పైల సూర్యనారాయణ తెలిపారు. ఈమేరకు ఆధార్ కార్డుల్లోని జిల్లా మార్పుతోపాటు ఫోన్ నెంబర్లు మార్చు కోవలసిన వారు ఆధార్ సెంటర్ లు వద్ద మార్చుకోవాలని కోరారు. మండల పరిధిలోని ఆయా గ్రామా పంచాయతీలకు చెందినవారుఆధార్ సెంటర్ల వద్ద నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరములను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూర్యనారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉల్లిభద్ర గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పల పెదకోటేశ్వ రరావు, వాలంటీర్ ముడిలి శంకర్రావు తదితరులు ఉన్నారు.

# బాలికను రక్షిద్దాం బాలికను చదివిద్దాం



**ఆనందపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆనందపురం గ్రామంలో భీమునిపట్నం ఐసిడిఎస్‌ఓ ప్రాజెక్టు సూపర్ వైజర్ పి వెంకటరత్నం గారి ఆధ్వర్యంలో ఆనందపురం గ్రామంలో బాల్య వివాహాల నివారణ చట్టం 2006 ప్రకారం ఆడపిల్లల రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అనే కాన్సెప్ట్ మీద మీటింగ్ కండక్ట్ చేసి ఆనందపురం గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి సూరిబాబు ఎంపీపీ స్కూల్ హెచ్ ఎమ్ అంజని కుమారి ఆనందపురం మండలం సచివాలయం మహిళ పోలీస్లు మరియు మండల అంగన్వాడి కార్యకర్తలు గ్రామ జరిగింది.

# డిజిటల్ సహాయకులకు ఆదార్ శిక్షణ



**పాడేరు, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** పాడేరు డివిజన్ లో గల గ్రామ వార్డు సచివాలయాల డిజిటల్ సహాయకులకు పాడేరు ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి ఆదార్ కేంద్ర కార్యాలయం ప్రాంతీయ ప్రభంధకులు వర ప్రసాద్, విజయవాడ ఎపిటి ఆన్లైన్ విభాగాధిపతి ఎస్. సుందరం శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇప్పటికే పలు పర్యాయాలు శిక్షణలు ఇచ్చినప్పటికీ తప్పులు దొర్లుతున్నాయని, డిజిటల్ సహాయకులు మరింత అవగాహన పెంచుకొని తప్పులు లేకుండా ఆదార్ నమోదులు చేయాలని తద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చాలని సూచించారు. ముఖ్యంగా ఈ శిక్షణలో ఆధార తప్పుల సవరణ, కొత్తగా ఆదార్ నమోదులు, డెమోగ్రాఫిక్ సవరణలు, పది సంవత్సరాల నుండి ఎటువంటి లావాదేవీలు లేని కార్డుల నవీకరణ మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాడేరు డివిజన్ అభివృద్ధి అధికారి డి. శాంతలక్ష్మి, ఎంపిడిఓ నవీన్ కుమార్, పాడేరు డివిజన్ లోని డిజిటల్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విజయనగరం స్థానిక ఆర్టిసి డిపో పరిసర ప్రాంతాల ప్రయాణికుల కోసం శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విజయన గరం ఆర్టిసి డిపో మేనేజర్ జె. శ్రీనివాస రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు డైల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. డిపో పరిధిలో గల ప్రయాణికులందరూ ఎటువంటి సమస్యలున్నా ఫోన్ ద్వారా తెలిపి నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. సమస్యలపై డిపో మేనేజర్ 9959225620, ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు.

## ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా

### సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పాడేరు

**పాడేరు, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ వారు ప్రతిష్టాత్మకంగా ప్రతి గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను మరియు వసతిని ప్రతిభ విద్యాలయాల ద్వారా అందిస్తున్నారు. వాటిలో భాగంగా మన విశాఖపట్నం జిల్లాలో ప్రతిభ పాఠశాల (బాలికలు), మారికవలస నందు, బాలురకు జోగింపేట విజయనగరం జిల్లా నందు నడుపబడుచున్నది. ఈ విద్యా సంవత్సరం 2024-25 కు గాను ప్రతిభా విద్యాలయం, మరికవలస(బాలికలు), విశాఖపట్నం జిల్లా మరియు జోగింపేట (బాలురు) విజయనగరం జిల్లాలో 8వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నకు ఎం పి సి, బై పి సి , గ్రూపు లలో ప్రవేశపరీక్ష కొరకు దరఖాస్తులు కోరడమైనది కేవలం గిరిజన బాల బాలికలు మాత్రమే అర్హులు.

## నిజం గెలవాలి కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

### పాడేరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్

### మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**పాడేరు, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** కార్యకర్తల గుండెల్లో గూడు కట్టుకున్న గుబుల్లు పారదోలే చైతన్య కాగడ భువనమ్మ ఆమె చిర్నవ్వు చిన్న పలకరింపు చేతి సాయం కురిపించేసహృదం కార్యకర్తలకు కొండంత ధైర్యం చంద్రబాబు అక్రమ అరెస్టుతో గుండె ఇలా విసిగిన పార్టీ కుటుంబాలను పరామర్శించేందుకు ఈనెల 28 వ తేదీన పాడేరు నియోజకవర్గంలో నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనమ్మ జి మాడుగుల, కిండంగి గ్రామాలలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన కుటుంబాలను పరామర్శించనున్నారని, పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె నివాసగృహమందు మండల అధ్యక్షులు క్లస్టర్లతో సమావేశం నిర్వహించారు నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు

## మార్చి 9 న జరగబోయే వికలాంగుల

# గర్జన విజయవంతం చేయాలి

### వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్రెడ్డి రాము



**దేవరాపల్లి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మార్చి 9 జరగబోయే హలో వికలాంగ్ - చలో అమరావతి వికలాంగుల గర్జన విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గట్రెడ్డి రాము కోరారు. గురువారం ఆయన దేవరాపల్లి లో గర్జన పోస్టర్లు విడుదల చేశారు. వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని, అంత్యోదయ రేషన్ కార్డు ఇవ్వాలని, ఆర్టీసీ బస్సు పూర్తిగా ఉచిత ప్రయాణం కల్పించాలని, బ్యాక్లాగ్ పోస్టులు ఐదు శాతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వీటిపై చలో అమరావతి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 25న అనకాపల్లిలో రాజా థియేటర్ వెనుకన రోటరీ క్లబ్ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ హాజరుకానున్నరని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు గాడి రాము, ఎస్ మహేష్, బి. చంద్రునాయుడు తదితరులు ఉన్నారు.

## ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా

**పాడేరు, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** కర్నూల్ జిల్లా కర్నూల్ పట్టణం నందు గిరిజన మహిళ శ్రీమతి శిరీషా బాయి అనుమానాస్పద మృతి పై కర్నూల్ మూడవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు యస్ టి కమిషన్ పరిశీలనలో ఉందని చైర్మన్ డి వి జి శంకర రావు తెలిపారు. అయితే శ్రీమతి శిరీషా బాయి మృతిపై సత్వర విచారణ పూర్తి కానందున బాధితులు న్యాయం కోసం ధర్నా చేస్తుంటే, పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేసినట్లు, కమిషన్ కు ఫిర్యాదు అందినట్లు చైర్మన్ తెలిపారు. దీనిపై కమిషన్ తక్షణమే స్పందించి కర్నూల్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలిసు వారికి విచారణ జరిపి నివేదిక పంపమని కోరామని, విచారణ పై బాధితులు సంతృప్తి చెందని యెడల కమిషన్, నిజ నిర్ధారణకు వెనకాడబోదని చైర్మన్ డి వి జి శంకర రావు తెలిపారు. మహిళలపై జరిపే ఆకృత్యాలు కమిషన్ ఉపెక్షించదని, విచారణలో వెలువడే విషయాలను బట్టి తక్షణ చర్యలకు కమిషన్ సిఫార్సు చేస్తుందని చైర్మన్ తెలిపారు.

### మేజర్ పోర్టుల కబడ్డీ పోటీలకు విశాఖ పోర్టు ఆతిథ్యం

విశాఖపట్నం, ఫిబ్రవరి 22: కేంద్ర పోర్టులు, నౌక, జల రవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్న అఖిల భారత మేజర్ పోర్టుల ఛాంపియన్ షిప్ పోటీలు ఈ సారి విశాఖలో నిర్వహించనున్నారు. మేజర్ పోర్టులున్న ప్రధాన నగరాల్లో 2023-24కు గానూ వివిధ క్రీడలకు సంబంధించి కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో విశాఖ పోర్టు ఈ నెల 23వ తేదీ నుంచి 25వరకు కబడ్డీ ఛాంపియన్షిప్‌కు ఆతిథ్యమిస్తోంది. దేశం నలుమూలలా ఉన్న మేజర్ పోర్టుల నుంచి క్రీడాకారులు విశాఖ చేరుకుంటున్నారు. పోటీలు తిలకించేందుకు క్రీడాభిమానులకు ఉచిత ప్రవేశమేనని పోర్టు ఆహ్వానిస్తోంది. అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో ఉన్న ఇండోర్ స్టేడియం ఈ పోటీలకు వేదిక కానుందని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి రాత్రి 8వరకు పోటీలుంటాయన్నారు

# ఫాబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల ఏర్పాటు



**భీమునిపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** స్థానిక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి ఆధ్వర్యంలో భీమిలి లోని పలు ప్రాంతాలలో సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా భీమిలి ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫాబ్ ప్రతినిధి సూర్య శ్రీనివాస్ ముసునూరి మాట్లాడుతూ తమకు గురువు, భీమిలి ప్రభుత్వ కళాశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన కీర్తి శేషులు జి. నరసింహప్పడు కుమారుడు జి. క్రాంతి కుమార్, ఐ పి ఎస్ గౌరవార్థం సిమెంట్ బెంచీ ను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశామని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన బెంచ్ ను క్రాంతి కుమార్ ఐ పి ఎస్ తల్లి గారైన జి. వెంకట రత్నం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి వారు చేపడుతున్న కార్యక్ర మాలను అభినందించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు పేరు మీద బెంచీని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. అలాగే ఇదే ఊరిలో చదువు కుని ఐ పి ఎస్ అధికారిగా సేవలందిస్తున్న క్రాంతి కుమార్ మరింత మంది విద్యార్థులకు స్ఫూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రిటైర్డ్ బి ఎస్ ఎఫ్ కమాండెంట్ కలిగొట్ల బాబ్జీ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి హాజరు కావడం తనకి ఎంతో ఆనందకరమని అన్నారు. ఫాబ్ చేసే కార్యక్రమాలు మరిన్ని సంస్థలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నిరంతరాయంగా ఎప్పుడూ ఏదో ఒక సేవా కార్యక్రమాలను చేస్తున్న ఫాబ్ ప్రతినిధు లకు అభినందనలు తెలియజేశారు. అనంతరం అతిథులను ఫాబ్ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, డాక్టర్ లావణ్య కాళ్ళ, ఫాబ్ ప్రతినిధులు సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, దేవానంద్ పెంటపల్లి, పార్వతీశం గుగ్గిళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# శవ ఫలకాలుగా మారిన వైసీపీ పలు అభివృద్ధి పనుల శిలాఫలకాలు

### వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన జనసేన ఇన్చార్జి పి.సందీప్



**పద్మనాభం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో వైసీపీ ప్రభుత్వం పలు అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు వేసిన శిలాఫలకాలు శవ ఫలకాలుగా మారాయని భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్ చార్జి పంచకర్ల సందీప్ ఆరోపించారు. గురువారం మండల జనసేన అధ్యక్షుడు రామస్వామినాయుడు ఆధ్వర్యంలో అయినాడ, బి.తాళ్లవలస, బుడ్డివలస,చిన్నాపురం గ్రామాలలో సందీప్ గ్రామ సమస్యలపై పల్లె యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణానికి రెండు సార్లు, రేవిడి, అయినాడ రోడ్డుకు,గందవరం,పెంట రోడ్డు నిర్మణాలు శిలాఫలకాలకే పరిమితమయ్యాయని ఆయన విమర్శించారు.ఐదు సంవత్సరాలలో పద్మనాభం, రెడ్డిపల్లి గ్రామాల మధ్యలో ఉన్న ముడు కిలోమీటర్ల రోడ్డును ఎమ్మెల్యే అవంతి పూర్తి చేయలేకపోయారని ఆయన ధ్వజమెత్తారు.అలాగే తాను యాత్రచేసిన పై గ్రామాలలో ఐదేళ్ళలో ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించలేక పోయారని ఆయన ఆరోపించారు. అలాగే ఎన్నికల సమయం ముంచుకొస్తున్న తరుణంలో ప్రజలను మభ్యపెట్టడానికి అనంతుని ఘాట్ రోడ్డు నిర్మాణానికి అవంతి శంఖుస్థాపన చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఇక గ్రామాలలో డ్రెయినేజీ వ్యవస్థ గురించి అడగక్కర్లేదని ఆయన అన్నారు. కాబట్టి రానున్న ఎన్నికలలో జనసేన,టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ,రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షరాలు లీలావతి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కా.నగేషకుమార్ మద్దతు ఇచ్చి ఆయనతో పాటు పాదయాత్ర చేసారు.

# ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ



**దేవరాపల్లి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి ప్రభుత్వ హైస్కూల్ టెన్త్ విద్యార్థిని,విద్యార్థులకు దివంగత కోసూరి సత్యనారాయణ గారి పేరు మీద తన కుమారుడు కోసూరు రవిశంకర్ తన సొంత నిధులతో 120 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పరీక్ష ప్లాంకులను వితరణ చేశారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి బి. పడాల్దాస్ ,ఎంఈఓ 2 వి. ఉషారాణి,జె సి ఎస్ మండల కన్వీనర్ మరియు విజిలెన్స్ అండ్ మోనోటరింగ్ కమిటీ సభ్యులు కె .వి.రమణ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు కోరుపోలు శ్రీను, విద్యకమిటీ ఛైర్మన్ సతీమణి, డ్రాయింగ్ మాస్టర్ సత్యనారాయణ, తదితరుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భం గా పదవ తరగతి పరీక్ష లకు హాజరు కాబోతున్న విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి కె.వి. రమణ మాట్లాడుతూ దేవరాపల్లి హైస్కూల్ కు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, ఆనాడు ఈ స్కూల్ కోసం వరదపురెడ్డి వారు సుమారు 6 ఏకరాల స్థలమును ఉచితంగా ఇచ్చారని,ప్రస్తుతం దీని విలువ కొన్ని కోట్లు ఉంటుందని అన్నారు. ఉప-ముఖ్యమంత్రిగా ఉన్న బూడి ముత్యాల నాయుడు ఇదే స్కూల్ లో చదువుకున్నారని,ఈ స్కూల్లో చదువుకున్న వారు చాలామంది గొప్ప గొప్ప పొజిషన్లో ఉన్నారని ,మీరు ఈ పేరుని నిలపాలని అన్నారు. ఈ కళాశాల నుండి ఈ పదవ తరగతి బ్యాచ్ నుంచి ఐఏఎస్లుగా ఐపీఎస్లుగా రాబోవు రోజుల్లో రావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఎంఈఓ పడాల్ దాస్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు డిస్పీను కూడా ఉంటేనే మంచి మంచి పొజిషన్లో నిలుస్తారని అన్నారు. ఎంఈఓ 2 ఉషారాణి మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ కళాశాలను తయారు చేస్తుందని,ప్రభుత్వ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం దీనికి నిదర్శనమని, పిల్లలందరూ మంచిగా పరీక్షలు రాసి, పాలిటెక్నిక్కు,త్రిబుల్ ఐటీ సీట్లను సంపాదించాలని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండలాధ్యక్షుడు కొరుపోలు శ్రీను మాట్లాడుతూ నా చదువు అర్ధాంతరంగా కొన్ని కారణాల వలన ఆగిపోయిందని, అందుకే చదువుల విలువ తెలిసినవాడిగా మీ అందరూ బాగా చదవాలని, డిస్ప్లేయన్ గా ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం పేద పిల్లలకు ఉప-ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సహకారంతో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ ఏర్పాటు చేస్తున్నామని ,గత సంవత్సరం 50 మంది విద్యార్థినీ,విద్యార్థులు మంచిర్యాంకులు వచ్చాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎల్.సత్యనారాయణ (డ్రాయింగ్ మాస్టర్) ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధమా..

### మంత్రి ధర్మానకు గుండ దంపతుల సవాల్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ధర్మాన ప్రసాదరావు స్ట్రైట్ టాక్ అని వారికి అనుకూలమైన ఛానల్లో ఇటీవల మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు స్టాండ్ లేదని, లోకేష్ కు పూర్తిస్థాయిలో అవగాహన లేదని అంటున్నటువంటి మీకు ఏం స్టాండ్ ఉందో తెలియజేయాలని గతంలో మీరు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీకి మించిన నాయకురాలు లేరని, ఆ పార్టీలో పని చేయడం మా అదృష్టం అని చెప్పి ఆనాడు జగన్మోహన్ రెడ్డి అతి భయంకరమైన కామెంట్స్ ముఖ్యంగా నరరూప రాక్షసుడని, ఆయన పెట్టిన పార్టీ కోళ్ల ఫారం అని, ఒక వ్యక్తికి సంపద కోసం ఇన్ని దొంగ సూటు కేసు కంపెనీలు ఎందుకని మాట్లాడిన మీరు ఈనాడు స్టాండ్ మార్చి మాట్లాడుతున్నారు అంటే మీకు ఆయన శాసనసభ టిక్కెట్ ఇవ్వడంతో పాటు మంత్రి పదవి ఇవ్వడమేనా, ఇది కూడా ఒక క్విడ్ ప్రోకో చర్యగా మేం భావించవచ్చాలి అని గుండ దంపతులు సూటిగా ప్రశ్నించారు. ఒక సీనియర్ మంత్రిగా ఉన్న మీరు ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా కూడా ప్రజాధనం అని ఆ సందర్భంలో మనం లితీసుకునే చర్యలు రాజ్యాంగానికి లోబడి చట్టాలు, చట్టాలకు లోబడి జీ.వో.లు ఉంటాయని దానికి మీరు ఏకీభవించరా, ఏకీభవిస్తే వాలంటీర్ల విషయంలో మీరు నిన్న మాట్లాడిన తీరు సక్రమమైనదిగా భావిస్తారా అని ప్రశ్నించారు. వాలంటీర్ల విషయంలో మా నాయకులు కూడా వ్యతిరేకించే సందర్భాన్ని మేము తీసుకోవడం లేదు అదే సందర్భంలో వాలంటీర్లు విషయంలోలి నిధులు, విధులు విషయంలో మీరు మాట్లాడే తీరు రాజ్యాంగబద్ధం కాదు అన్న విషయం అందరికీ తెలుసునని, ఈ విషయంలో మీరు ఏకీభవించకపోవడం చాలా బాధాకరంగా ఉందని ఆ విషయం విజ్ఞులైన వాలంటీర్లు కూడా అర్థం చేసుకోగలరని తెలియజేస్తున్నాం. ఇక అభివృద్ధి విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టినటువంటి రోడ్లు ముఖ్యంగా శ్రీకాకుళం నుంచి ఆముదాలవలస వైపు పోవు రోడ్ విషయంలో మీరు చేతులు ఎత్తేసిన తీరు, అదే విధంగా కోడి రామమూర్తి స్టేడియం నిర్మాణ విషయంలోనూ, నర్సింగ్ కాలేజ్ హాస్టల్ నిర్మాణ విషయంలోనూ, అదే విధంగా వంశధార నదిపై గార వద్ద నిర్మాణంలో ఉన్న వంతెన పై కనీసం స్లాబులు వేయని విషయం, శివారు గ్రామాలకు సాగు నీరు అందించడానికి ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు నిర్మాణ విషయంలోనూ మీరు ఏ విధంగా ప్రవర్తించారో ప్రజలందరికీ తెలుసని, అదే సందర్భంలో పట్టణ పేద ప్రజలకుఇళ్ళ కోసం గతంలో పెదపాడు వద్ద 27 ఎకరాలభూమి భూసేకరణ చేస్తే అది పనికిరాదని మీరు కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా ఉంటూ చేసిన నిర్వాహకం అదేవిధంగా ప్రైవేట్ బస్టాండ్ కోసం మున్సిపాలిటీ వారు సేకరణ చేసిన స్థలం డి నోటిఫికేషన్ చేయడంతో పాటు, మున్సిపాలిటీకి, ఒక ప్రైవేటు వ్యక్తికి వివాదంలో ఉన్న భూమిని మీరు, మీ స్నేహితులు అప్పటి మున్సిపల్ మాజీ చైర్మన్ కొనుగోలు చేయడంతో మీకు పేద ప్రజల పట్ల, ప్రభుత్వ భూములు పట్ల ఏ విధంగా వ్యవహరిస్తారో అందరికీ తెలుసని, అదే విధంగా ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలు ఇళ్ల కోసం చేసిన భూసేకరణ ఏ విధంగా జరిగిందో ఎవరికి అడిగినా చెబుతారని, అందుకే కేంద్ర ప్రభుత్వం బిజెపి వారు 23 లక్షల ఇళ్లు ఇచ్చి, నిధులు సమకూర్చినప్పటికీ పై కార్యక్రమం రాష్ట్రంలో ఏ విధంగా నత్తనడక నడుస్తుందో అందరికీ తెలుసు అని తెలియజేశారు.ఈ సందర్భంలో మీరు మీకు అనుకూలమైన ఛానల్ లో మీ అభిప్రాయాలు తెలియజేయడం కాదు పై అన్ని విషయాలపై బహిరంగ చర్చకి వచ్చి ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి మీరు సిద్ధం అయితే మేము సిద్ధమని ఈ సందర్భంగా మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాం.

### కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించిన జగతా శ్రీనివాస్.



పాయకరావుపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్.నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని,మెగా డిఎస్సి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసి,నాయకులను అక్రమ అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్టులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.తనతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల,సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు,రాకేష్ రెడ్డి తదితరులను అరెస్టు చేసి మంగళగిరి పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు తెలిపారు.సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అంటూ నినాదాలు చేసినట్లు జగతా శ్రీనివాస్ తెలిపారు.

# పాఠశాలల్లో వైద్య శిబిరాలు

### - విద్యార్థుల కు మెరుగైన వైద్య సేవాలు

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి జమాల్ భాషా



**పాడేరు, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** పాడేరు ఐ టి డి ఏ పి ఓ వి.అభిషేక్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి . జమాల్ బాషా గారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ్ స్కూల్, మల్కాపాలం స్కూల్ నందు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది. దీనిలో బాగంగా మొత్తం 112 మంది స్కూల్ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడము జరిగినది. ఇద్దరు పిల్లలను గుర్తించి డిస్ట్రిక్ట్ హాస్పిటల్, పాడేరునకు తదుపరి వైద్య సహాయం కొరకు పంపించడము జరిగినది. వంటగది పరిసరాలు మరియు సిక్ రూమ్ ను విజిట్ చేయడం జరిగినది. త్రాగు నీటిని పరీక్షలు జరిపి రిపోర్ట్ ఇవ్వమని ఎం ఎల్ హెచ్ పి లని, వైద్యధికారులను ఆదేశించడం జరిగినది. ఇలానే మన 1 డివిజన్లో ఉండి అన్ని స్కూల్స్ లోను యుద్ధ ప్రాతిపదికన త ఇల తక్షణమే తెల్కు గుండజ బ్బుల తో మెడికల్ క్యాంప్స్ ను నిర్వహించించి అనిమిళ మరియు శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను విద్యార్థులను గుర్తించి పాడేరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు రిఫర్ చేసి తక్షణమే వైద్య సహాయాన్ని అందించమని ఆదేశించడమయినది. పాడేరు డివిజనల్ లో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటికి 1,35,000 సికిల్ సెల్ అనిమియా కిట్స్ మరియు ఐఈసి మెటీరియల్ ను మూడు బాషలలో ముద్రించి పంపిణి చేయడం జరిగినది.

## ఘనంగా విజయరామరాజు

# పేటలో మరిడిమాంబ పండుగ



**అనకాపల్లి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** స్థానిక విజయరామరాజు పేట అంజెయ్య కాలనీలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ మరిడి మాంబ అమ్మవారి పండగ గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వైఎస్సార్సీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 84వ వార్డు ఇన్చార్జ్ కోరుకొండ రాఘవ, పట్టణ ప్రధాన కార్యదర్శి దాడి నారాయణరావు, యువజన విభాగ అధ్యక్షులు ఉగ్గిన అప్పారావు, జిల్లా యువజన కార్యదర్శి పిల్లా నరసింహారాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం



**ఆనందపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 33/11 కే వి లైన్ మెయిడ్ నెస్ కొరకు ఆనందపురం మండలంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు పెద్దిపాలెం పల్లి పేట మచ్చవానిపాలెం చందక గొట్టిపల్లి వెంకటాపురం తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏ ఈ సురేష్ కుమార్ తెలిపారు.

## మండల స్థాయిలో

## " వాలంటీర్లకు వందనము " కార్యక్రమము



భీమునిపట్నం రూరల్, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ : భీమిలి మండలం, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ నందు శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు అధ్వర్యములో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమములో సేవ వజ్ర, సేవ రత్న అవార్డులు పొందిన వలంటీర్ల కు మెడల్, బేడ్జీలు , సర్టిఫికేట్ లు బహుకరించి వారిని శాలువాలతో సత్కరించుట జరిగినది. అవార్డు పొందిన ఇద్దరు వాలంటీర్లకు సేవ వజ్ర అవార్డు క్రింద ఒక్కరికి రూ.45000/-లు చొప్పున నగదు బహుమతి, మరియు సేవరత్న అవార్డు పొందిన 5 గురు వాలంటీర్లకు ఒక్కొక్కరికి రూ.30000/-లు చొప్పున నగదు బహుమతి, ప్రభుత్వం నుండి నేరుగా అందజేయుట జరిగినది. మరియు సేవ మిత్ర అవార్డు ద్వారా మిగిలిన అందరు వాలంటీర్లకు ఘనంగా శాలువా, సర్టిఫికేట్, బాడ్జితో సత్కరించుట జరిగినది. సేవ మిత్ర అవార్డు పొందిన వాలంటీర్లకు ఒక్కొక్కరికి రూ.15000/-లు చొప్పున ప్రభుత్వం నుండి నేరుగా అందజేయుట జరిగినది. ఈ కార్యక్రమం అనంతరం సచివాలయ ప్రారంభోత్సవం మరియు మండల పరిషత్ సాధారణ నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు శంకు స్థాపన చేసియున్నారు. తదనంతరం " వై. ఎపి నీడ్ జగన్" కార్య క్రమము జరిగింది.ఈ కార్యక్రమములలో మండల పరిషత్ అధ్యక్షులు దంతులూరి వాసు రాజు, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు గాడు వెంకటప్పడు, వైస్ యం.పి.పి. బోని బంగారు నాయుడు , వైస్ యం.పి.పి.శ్రీమతి సురపతి దుర్గాలమ్మ , 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండ బాబు, మార్కెట్ కమిటీ చర్మెన్ యలమంచిలి సూర్యనారాయణ, రైతు సలహా సంఘం అధ్యక్షులు పెదబాబు, గాడు శ్రీను, మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు మరియు సర్పంచులు, వార్డు మెంబర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి డాక్టర్ వి.జానకి, మండల విద్యాశాఖాధికారి, శ్రీమతి జయప్రద ,ఎన్. ఆర్. ఇ. జి. ఎస్., ఎ. పి . ఓ.శ్రీమతి గౌరీ , మండల విస్తరణ అధికారి గుండు అప్పలరాజు , ఇతర మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.